www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 170 ఆదివారం, మార్చి 15, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




# అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

**● మరోమారు గరిష్ట విద్యుత్ సరఫరా ● అవసరాలను ఎదుర్కొనే సత్తా ఉందన్న భట్టి**



**హైదరాబాద్ మార్చి 14 :** తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13న తెలంగాణ విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ కంటే ఎక్కువ. ఉష్ణోగ్రతలు పెరగడం ,

మిగతా2లో...



## ఢిల్లీలో కట్టెల పొయ్యిలకు అనుమతి

**- కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ,మార్చి 14 :** దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా ఢిల్లీలో కట్టెల పొయ్యిల వాడకంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ కీలక ఉత్తర్వులు జారీ

మిగతా2లో...

## గ్రీన్‌కార్డు కోసం డ్రామా..

**- 11 మంది ఇండియన్స్ అరెస్టు**



**హైదరాబాద్ మార్చి 14 :** అమెరికాలో గ్రీన్‌కార్డు పొందడం కోసం చోరీ నాటకాలు ఆడిన 11 మంది భారతీయులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. 'యూ వీసా' పొందడానికి తాము నేర బాధితులమని నమ్మించే

మిగతా2లో...

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

**గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్**

**దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి**

**అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు**



**గౌహతి,మార్చి 14 :** మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారం నాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864

మిగతా2లో...



## తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

**కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు**

**సామాజిక మాధ్యామాల్లో దుష్ప్రచారం**

**ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష**

**ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన**

**హైదరాబాద్ మార్చి 14 :** తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని

మిగతా2లో...

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

**తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం**

**కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు**



**న్యూఢిల్లీ,మార్చి 14:** గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు.

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీతక్క శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ

మిగతా2లో...



## శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు

**- రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్**

**- కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం**

**శ్రీశైలం,మార్చి 14** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆలయ

మిగతా2లో...

## టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

**- డిజిటల్ ఎకానమికి సాంకేతిక సహకారం**

**- మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ**



**హైదరాబాద్ మార్చి 14 :**
టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది.

మిగతా2లో...

## పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు

**ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించిన పవన్**

**థింసా నృత్యంతో స్వాగతం పలికిన గిరజన మహిళలు**

**పార్టీ ఆవిర్భావం సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ అభినందనలు**



**పాడేరు,మార్చి 14 :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటిస్తున్నారు. ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన వెళ్లారు. అనంతరం రోడ్డు పనులు పరిశీలించా రు. జనసేన ఆవిర్భావ దినోత్సవం కావడంతో ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. పవన్‌కు స్థానిక మహిళలు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. పవన్ సమక్షంలో

మిగతా2లో...



## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

**- అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి**

**హైదరాబాద్,మార్చి 14 :** తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు

మిగతా2లో...

## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

**కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు**

**స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక**

**రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి**

**కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ**



2లో

# పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

పలువురు జనసేనలో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓనూరులో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు సీఎం శుభాభినందనలు తెలిపారు. పవన్‌కు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఏడు సిద్ధాంతాలతో ప్రజాజీవితాల్లో భాగం కావడం సంతోషమన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్ తదితరులు పవన్‌ను కలిసి స్వాగతం పలికారు. తరవాత హెలికాప్టర్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరుకు బయలుదేరారు పవన్. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పర్యటన జరగనుంది. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో




గిరిజనుల మధ్య ఈ వేడుకలు నిర్వహించనున్నారు. పాడేరులో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద 'అడవితల్లి బాట' పేరిట నిర్మించిన రహదారులను డిప్యూటీ సీఎం పరిశీలించనున్నారు. ఆపై నిర్మాణం పూర్తయిన రహదారులను పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. అనంతరం గిరిజనులతో 'మాటా-మంతి' కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలుసుకుని చర్చించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలు బొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పు పట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమ వుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశంపైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడంతప్ప..వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు.


గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

**కరీంనగర్,మార్చి 14** కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభమైందని ధ్వజమెత్తారు.

# టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)




టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.

# ఢిల్లీలో కట్టెల పొయ్యిలకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. గ్యాస్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా క్టటెల పొయ్యిల వాడకానికి అధికారికంగా అనుమతి నిచ్చింది. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని తగ్గించే ఉద్దేశంతో గతంలో క్టటెల పొయ్యిలు, బొగ్గు వాడకంపై కఠినమైన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం నెలకొన్న గ్యాస్ కొరత కారణంగా సామాన్యులు పడుతున్న ఇబ్బందులను గమనించిన కేంద్రం, ఈ నిబంధనలను సడలిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎల్‌పీజీ లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు వంట కోసం ఇబ్బంది పడకుండా ఈ వెసులుబాటు కల్పించారు. గ్యాస్ సంక్షోభం నుంచి ఉపశమనం పొందే వరకు ఈ అనుమతి వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు. కట్టెల పొయ్యిలకు అనుమతి ఇచ్చినప్పటికీ, కాలుష్యం మరీ పెరగకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం సూచించింది. వీలైనంత వరకు పొగ తక్కువగా వచ్చే పద్ధతులను పాటించాలని కోరింది. కేవలం నివాస అవసరాలకు మాత్రమే ఈ అనుమతి ఉంటుంది. బహిరంగంగా పెద్ద ఎత్తున కాల్చడంపై ఆంక్షలు కొనసాగుతాయి. కేంద్రం నిర్ణయం పట్ల ఢిల్లీలోని మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ధరలు పెరగడం, పైగా కొరత ఉండటంతో క్టటెల పొయ్యిలు ఇప్పుడు పెద్ద ఊరటనిస్తాయని భావిస్తున్నారు.

# గ్రీన్‌కార్డు కోసం డ్రామా.. 11 మంది ఇండియన్స్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం చేసినట్లు అధికారులు తెలిపారు. అమెరికాలో నేరాలకు బాధితులై, విచారణకు సహకరిస్తే 'యూ నాన్ ఇమ్మిగ్రెంట్ స్టేటస్' (యూ వీసా) లభిస్తుంది. ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తూ వీరు ఈ నాటకానికి తెరలేపినట్లు ఫెడరల్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు.

# శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు

(మొదటి పేజీ తరువాయి)

మర్యాదలతో స్వాగతం పలికారు. గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇదిలావుంటే శ్రీశైలంలో భారీగా రద్దీ పెరగింది. వరు సెలవులకు తోడు కన్నడ భక్తుల రాకతో శ్రీశైలం కిటకిటలాడుతోంది.


# తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్టు చెబుతూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు.

# హరీష్ రావును కలిసిన శారదాపీఠం ఉత్తరాధికారి

## - ఆలయంలో ఉగాది ఉత్సవాలకు ఆహ్వానం



**హైదరాబాద్,మార్చి 14** మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి వచ్చిన స్వామిజీ.. ఆయనకు ఆశీస్సులు అందజేశారు. కోకాపేట నియోపోలిస్‌లోని శ్రీ రాజశ్యామల దేవస్థానంలో ఈ నెల 19న జరగనున్న ప్రభవ నామ సంవత్సర ఉగాది ఆస్థానం, అలాగే 27న జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాల్సిందిగా హరీశ్ రావును స్వామిజీ సాదరంగా ఆహ్వానించారు. శ్రీ రాజశ్యామల అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా హరీశ్ రావు మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

# అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం, గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి. రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం. సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ ,సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది అని డిప్యూటీ సీఎం అన్నారు.

# నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బ్జడెట్‌లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

# కూకట్‌పల్లి పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా పని చేయాలి


### -- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**బాలానగర్ : మార్చి 14 ( పీపుల్స్ న్యూస్) :**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని వారు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, వాసుదేవ రెడ్డి, రాజేందర్, శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన, పేదల సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని కోరారు.అదేవిధంగా బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, గతంలో పీజేఆర్ (పి. జనార్ధన్ రెడ్డి) కాలం నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి, వారికి ప్రభుత్వంలో తగిన అవకాశాలు కల్పించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా నాయకులు పార్టీ మరింత బలోపేతం కావడానికి కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు

# పదవతరగతి విద్యార్థులకు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ప్రోత్సాహం చాలా అవసరం ---ఎమ్మెల్యే జారె





**అశ్వరావుపేట, ప్రతినిధి కె.శ్రవణ్ మార్చి 14 (పీపుల్స్ న్యూస్) :** పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. దమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి శనివారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా పరీక్షలు రాయనున్న విద్యార్థులకు పలు ముఖ్య సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. చదువుపై నమ్మకం పెట్టుకుని ప్రశాంతంగా పరీక్ష రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు.విద్యార్థులు పరీక్షకు ఆలస్యంగా కాకుండా కనీసం అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు హడావుడిగా రావడం వల్ల టెన్షన్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు పరీక్ష సమయంలో సమయాన్ని సరిగ్గా పంచుకుని ప్రతి ప్రశ్నకు సమాధానం రాయాలని సూచించారు చివరిసారిగా రాసిన సమాధానాలను మరొక్కసారి పరిశీలించుకోవడం మంచిదని తెలిపారు. ఈ పరీక్షల సమయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని కోరారు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడానికి విద్యార్థులకు సహకరించాలని సూచించారు ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి సమాధానాలు రాయాలి పరీక్ష మొదలైన తర్వాత తొందరపడకుండా ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకుని సమాధానాలు రాయాలని సూచించారు అప్పుడు తప్పులు తక్కువగా ఉంటాయని చెప్పారు

# సరికొత్త మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ హెచ్చరిక.

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 14 (పీపుల్స్ న్యూస్) :** గ్యాస్ కనెక్షన్ కేవైసీ అప్‌డేట్, అత్యవసర గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ నేరగాళ్లు సాగిస్తున్న సరికొత్త మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ల కొరతను ఆసరాగా చేసుకుని, నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతాల్లోని సొమ్మును కాజేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కేవైసీ అప్‌డేట్ చేయాలంటూ వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే గుర్తుతెలియని లింక్‌లను క్లిక్ చేయడం, వారు పంపే ఏపీకే ఫైల్స్‌ను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయడం చాలా ప్రమాదకరమని స్పష్టం చేశారు. నేరగాళ్లు పంపే ఆ చిన్న యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తే చాలు, మొబైల్ నియంత్రణ మొత్తం వారి చేతుల్లోకి వెళ్లిపోతుందని వివరించారు. దీని ద్వారా ఫోన్‌కు వచ్చే బ్యాంక్ ఓటీపీలు, రహస్య మెసేజ్‌లు నేరుగా సైబర్ నేరగాళ్లకు చేరిపోతాయని హెచ్చరించారు.ఇటీవల మహారాష్ట్రలోని డోంబివాలి ప్రాంతంలో జరిగిన ఓ ఘటనను ఆయన ఉదాహరణగా వివరించారు. “ప్రముఖ గ్యాస్ కంపెనీ ప్రతినిధుల మని చెబుతూ సైబర్ నేరగాళ్లు ఇద్దరు మహిళలకు ఫోన్ చేశారు. గ్యాస్ కనెక్షన్ సమాచారంతో పాటు కేవైసీని వెంటనే అప్‌డేట్ చేయాలని నమ్మించి, వాట్సాప్‌లో ఒక ఏపీకే ఫైల్ పంపారు. ఆ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి అందులో ఉన్న ఫారం నింపాలని సూచించారు. ఆ మహిళలు వారు చెప్పినట్లే యాప్ ఇన్‌స్టాల్ చేసి వివరాలు నమోదు చేయగానే, వారి బ్యాంకు ఖాతాల నుంచి ఏకంగా నాలుగు లక్షల రూపాయలు మాయం అయ్యాయి.’అని వివరించారు.ఇలాంటి మోసాల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామంటూ, అదనపు సిలిండర్లు ఇస్తామంటూ సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ప్రకటనలను నమ్మవద్దని కోరారు. ముందుగా డబ్బులు చెల్లిస్తేనే గ్యాస్ వస్తుందని నమ్మబలికే సందేశాలు వస్తే, అవి కచ్చితంగా సైబర్ మోసాలేనని గుర్తించాలన్నారు. ఆకర్షణీయమైన ఆఫర్లు చూసి గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.గ్యాస్ బుకింగ్ లేదా కేవైసీ అప్‌డేట్ కోసం గ్యాస్ కంపెనీలకు చెందిన అధికారిక యాప్స్, వెబ్‌సైట్లను మాత్రమే వినియోగించాలని సూచించారు.ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా సంబంధిత గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికే వెళ్లి సంప్రదించడం సురక్షితమని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజల అప్రమత్తతే అసలైన విరుగుడని ఆయన స్పష్టం చేశారు.ఒకవేళ ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేయాలని, లేదా కేంద్ర ప్రభుత్వఅధికారిక పోర్టల్ http://cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# బాలానగర్ లోని ఇంద్రానగర్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### -- పనులు నిలిచిపోవడంతో ఎమ్మెల్యే కృష్ణారావుఅధికారులకు ఆదేశాలు



**బాలానగర్ : మార్చి 14 ( పీపుల్స్ న్యూస్) :**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలో గల ఇంద్రానగర్‌లో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులు నిలిచిపోవడంతో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బస్తీలో సమస్య పరిష్కారానికి ఆకస్మికంగా పర్యటించారు. ఈ నేపథ్యంలో భూగర్భ డ్రైనేజీ సమస్యతో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకు వచ్చారు. డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యను వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కృష్ణారావు శనివారం ఇంద్రానగర్ ప్రాంతంలో స్వయంగా పర్యటించి డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు పనులు నిలిపివేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులను ఎమ్మెల్యే కృష్ణారావు ప్రశ్నించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కృష్ణారావు వెంటనే డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పునఃప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానికంగా బస్తీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, తూము శ్రావణ్ కుమార్, పండాల సతీష్ గౌడ్, బస్తీ నాయకులు వెంకట్ రెడ్డి, గిరి సాగర్, పరుశురామ్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కృష్ణారావు స్పందించడం పట్ల ఇంద్రానగర్ బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# అపరిచితుల నుండి వచ్చే అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దు

### హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్.











**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,మార్చి 14 ( పీపుల్స్ న్యూస్) :** అపరిచితుల నుండి వచ్చే అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్ అన్నారు. శనివారం షేక్‌పేట్‌లోని అపర్ణ వన్ అపార్ట్‌మెంట్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, 272 సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‌ను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో కమిషనర్ ప్రసంగించారు. 275 కెమెరాలను ఏర్పాటు చేసిన అపర్ణ వన్ యాజమాన్యం యొక్క చొరవను అభినందించారు. ప్రస్తుతం సమాజంలో భౌతిక నేరాల కంటే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. డిజిటల్ మోసాల వల్ల ప్రజలు ప్రతిరోజూ తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారన్నారు. ప్రజా భద్రతకు సీసీటీవీ సాంకేతికత అత్యంత కీలకం. మత్తుమందు ఇచ్చి దోచుకునే అంతర్రాష్ట్ర ముఠాలను, ముఖ్యంగా ప్రమాదకరమైన ‘నేపాలీ గ్యాంగ్‌లను’ పట్టుకోవడంలోనూ, చైన్ స్నాచింగ్, పిక్ పాకెటింగ్ వంటి నేరాలను ఛేదించడంలోనూ ఇది ఎంతో దోహదపడింది. జూబ్లీహిల్స్ డిసిపి ఎ. రమణా రెడ్డి మాట్లాడుతూ.. వి.సి. సజ్జనర్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ‘జాగృతి హైదరాబాద్ -- సురక్షిత హైదరాబాద్’ అనే బృహత్తర కార్యక్రమాన్ని నగర వాసులకు పరిచయం చేశారని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నారని, దీని ఫలితంగా నగరంలో సైబర్ మోసాల ఫిర్యాదుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందని ఆయన పేర్కొన్నారు.మల్టీజోన్ ఐజీ మరియు అపర్ణ వన్ నివాసి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఒక కెమెరా వంద మంది పోలీసులతో సమానం” అని కొనియాడారు. అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో 272 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ఇవి 24 గంటల పాటు నిరంతరాయంగా పనిచేస్తూ మాన్యువల్ గార్డింగ్ కంటే మెరుగైన భద్రతను కల్పిస్తాయని తెలిపారు. ఈ విస్తృత నిఘా వ్యవస్థ నేరస్తులను భయపెట్టేలా పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్టీజోన్ ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, సైబర్ క్రైమ్ డిసిపి వి. అరవింద్ బాబు, జూబ్లీహిల్స్ డిసిపి ఎ. రమణా రెడ్డి, పి.వి. రావు అపర్ణ వన్ నివాసితులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు గృహసౌకర్యం కల్పించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

### అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.

















**అశ్వారావుపేట, ప్రతినిధి కె.శ్రవణ్ మార్చి 14 (పీపుల్స్ న్యూస్) :** పేద ప్రజలకు గృహసౌకర్యం కల్పించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శనివారం అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా రెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నివసిస్తున్న కొండరెడ్డి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆసుపాక, కన్నాయిగూడెం పంచాయతీల పరిధిలోని చెన్నాపురం గ్రామాలలో ఇటీవల నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు అదేవిధంగా నారాయణపురం, కోయరంగాపురం, గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం, తిరుమలకుంట, మామిళ్లవారిగూడెం, ఊట్లపల్లి గ్రామపంచాయతీలలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నిర్మించబోయే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు కన్నాపురం గ్రామం నందు విమానంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను పరిశీలించారు. వినాయకపురం గ్రామంలో చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పరిసరాలలో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన అనంతరం భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన తరువాత ఆలయ ప్రాంగణంలో మండల అధికారులతో మండల అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు త్వరలో జరగనున్న చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఇదే సందర్భంలో మండల వ్యాప్తంగా జరుగుతున్న పలు శుభకార్యాలలో పాల్గొని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఎమ్మార్వో రామకృష్ణ, ఎంపీడీవో అప్పారావు, ఎంపీఓ రామ కొండారెడ్డి, హౌసింగ్ ఏఈ మాధవన్, పంచాయతీరాజ్ ఏఈ అస్మిత, విద్యుత్ శాఖ ఏడి వెంకటరత్నం, పలుశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు




























**పటాన్ చెరు, మార్చి 14 (పీపుల్స్ న్యూస్) :** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఓయూ యూనివర్సిటీలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి గజ్వేల్ నియోజకవర్గం ఆర్వి ఎం హాస్పిటల్లో పండ్ల పంపిణీ చేశారు. అనంతరం శామీర్ పేట లోని మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండల కేంద్రంలో , కరీంనగర్ నియోజకవర్గం కరీంనగర్ పట్టణంలో వీరభద్ర స్వామి వృద్ధ ఆశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. కరీంనగర్ రామడుగు మండల కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు.జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘంలో పుట్టినరోజు వేడుకలు..పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 200 మంది పిల్లలకు మై విజన్ మై చారిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఇస్నాపూర్ పెద్దమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్ కార్యక్రమం.తెలంగాణ TMDA సంస్థ, ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పటాన్ చెరువు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం. ఇంద్రేశం మున్సిపాలిటీ నాగరాజు ఆధ్వర్యంలో శివనగర్ లోని శిరీష ఫౌండేషన్ లో కేక్ కటింగ్, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిట్కుల్ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో మథర్ మేరీ అనాధ వృద్ధుల సేవా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం.హైదరాబాద్ బసవతారకం హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమం.గుమ్మడిదల మున్సిపాలిటీ బొంతపల్లిలో వీరభద్రస్వామి మందిరంలో ప్రత్యేక పూజలు, దోమడుగు,జన్మదిన వేడుకలు..జీన్నారం మున్సిపాలిటీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ కేక్ కటింగ్ కార్యక్రమం పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు.


# 'అమెరికాతో ట్రేడ్ డీల్ రద్దు ప్రచారంలో నిజం లేదు'- భారత ప్రభుత్వం

అమెరికాతో ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని భారత్ నిలిపివేయనుందని జరుగుతున్న ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం ఖండించింది. యూఎస్ ట్రేడ్ డీల్ రద్దు చేసుకోనున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని శుక్రవారం పేర్కొంది. ఈ ప్రతిష్ఠాత్మక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసేందుకు భారత్-అమెరికా చర్చలు జరుపుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఖండించిన పీయూశ్ గోయల్‌మరోవైపు వాణిజ్య ఒప్పందాన్ని భారత్ కొన్ని నెలలు వాయిదా వేస్తున్నట్లు వచ్చిన వార్తలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమ మంత్రి పీయూశ్ గోయల్ ఖండించారు. దిల్లీలో జరిగిన చీఈ సమ్మిట్ 2026 కార్యక్రమంలో మాట్లాడుతూ వాణిజ్య ఒప్పందంపై వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమని తెలిపారు. వాటిలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం భారత్, అమెరికా రెండు దేశాలకు లాభదాయకమని గోయల్ పేర్కొన్నారు. భారత్‌కు కీలకమైన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా రక్షించామని తెలిపారు. జన్యుమార్పిడి (జీఎం) ఉత్పత్తులు, బియ్యం, మొక్కజొన్న, సోయాబీన్, అలాగే పాలు, కోళ్లు వంటి ఉత్పత్తుల విషయంలో భారత్ ప్రయోజనాలు కాపాడినట్లు వివరించారు.సాంకేతిక రంగంలో భారత్‌కు లాభాలుఈ ఒప్పందం ద్వారా అమెరికా నుంచి ఆధునిక సాంకేతికత భారత్‌కు అందుబాటులోకి వస్తుందని గోయల్ తెలిపారు. దీంతో భారత్ ప్రపంచ డేటా సెంటర్ హబ్‌గా ఎదగడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. కృత్రిమ మేధస్సు రంగంలో పెట్టుబడులు పెరిగేందుకు కూడా ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా భారత్,



అమెరికా మధ్య పరస్పర ప్రయోజనాల ఆధారంగా వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. ద్వైపాక్షిక చర్చల్లో ఎలాంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు.కాగా, అమెరికా తయారీ రంగంపై ప్రతికూల ప్రభావం చూపే అనైతిక విదేశీ పద్ధతులను పరిశీలించడానికి ట్రంప్ యంత్రాంగం ఇటీవల దర్యాప్తును ప్రారంభించింది. ఇందులో యూఎస్ వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, జపాన్, యూరోపియన్ యూనియన్ ఉన్నాయి. ఇందులో విదేశీ వాణిజ్య విధానాలు, పద్ధతులు అమెరికా వ్యాపారంపై భారం లేదా వివక్షతను కలిగిస్తున్నాయా అనే విషయాలను దర్యాప్తు చేస్తున్నట్లు యూఎస్? బుధవారం ఒక ప్రకటనలో తెలిపింద. అమెరికా సుప్రీంకోర్టు గత నెలలో ఈ సుంకాలను చట్టవిరుద్ధంగా ప్రకటించిన నేపథ్యంలో మళ్లీ సుంకాల ఒత్తిడి తీసుకురావడమే ఈ చర్యల ఉద్దేశమని సమాచారం. ఈ నేపథ్యంలోనే అమెరికా?తో వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడాన్ని భారత్ ఆలస్యం చేస్తుందని, డీల్?ను రద్దు చేసే ఆలోచనలో ఉందని ప్రచారం మొదలైంది.ఏప్రిల్?లో సంతకాలుఅయితే భారత్- అమెరికాల మధ్య ఇటీవల వాణిజ్య ఒప్పందంపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ శుక్రవారం ప్రస్తావించారు. ఇండియాటుడే కాంక్లేవ్ 2026లో మాట్లాడిన ఆయన ఈ డీల్?పై కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- భారత ప్రధాని నరేంద్రమోదీ మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం వల్లే ఈ డీల్ కుదిరిందని ఆయన అన్నారు. వచ్చే నెలలో ఈ ఒప్పందంపై సంతకాలు జరగొచ్చని తెలిపారు. అలాగే రుదేశాల మధ్య త్వరలోనే క్రిటికల్ మినరల్స్ అగ్రిమెంట్? కూడా కుదరనుందని వెల్లడించారు. 2025 ఫిబ్రవరి 13న నుంచి భారత్?, అమెరికా మధ్య పలు దశల్లో ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు జరిగాయి. గత నెలలో భారత్, అమెరికా పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇరు దేశాలు ఒక తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి రూపకల్పన చేసుకు న్నాయి. ఈ ఒప్పందం విస్తృత స్థాయి అమెరికా-భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలకు మార్గం సుగమం చేస్తుందని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై సంతకాలు చేయాల్సి ఉంటుంది.

## అమెరికాలో 11 మంది భారతీయుల అరెస్ట్




**అమెరికా:** అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాలలో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది.అసలేం జరిగిందంటేఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. ఈ డ్రామా అంతా పూర్తయ్యాక తామే ఈ దోపిడీ చేశామని పోలీసులకు సమాచారమిచ్చి.. ఆ సాక్ష్యాలతో 'యు' నాన్ ఇమిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకుంటుంటారు.అయితే.. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు. ప్రస్తుతం అరెస్టైన వారిలో జితేంద్ర కుమార్ పటేల్, మహేశ్ కుమార్ పటేల్, సంజయ్ కుమార్ పటేల్, అమితాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మితుల్ పటేల్, రమేష్‌భాయ్ పటేల్, రోనక్ కుమార్ పటేల్, సోనాల్ పటేల్, మింకేశ్ పటేల్ ఉన్నారు. వీరిని బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలుస్తోంది.వీసా మోసానికి పాల్పడినట్టుగా నేరం రుజువైతే.. మూడేళ్ల జైలు శిక్ష, 2.50 లక్షల డాలర్లు(భారత కరెన్సీలో సుమారు రూ.2.10 కోట్లు) భారీ జరిమానా విధించే అవకాశం ఉంది

## గల్ఫ్ దేశాలపై దాడులను ఖండిస్తున్నాం

**న్యూఢిల్లీ, మార్చి 13:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఇరాన్ మిత్రదేశం చైనా నుంచి అనూహ్య స్పందన వచ్చింది. గల్ఫ్ దేశాలపై దాడులను వ్యతిరేకిస్తున్నట్లు, పౌరులు, సైనికేతర లక్ష్యాలపై విచక్షణారహిత దాడులను ఖండిస్తున్నట్లు డ్రాగన్ దేశం పేర్కొంది. చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ.. గల్ఫ్ ప్రాంత దేశాలపై దాడులకు చైనా మద్దతివ్వదన్నారు. సైనిక చర్యలను తక్షణమే నిలిపివేయడం, ఘర్షణలు మరింత వ్యాప్తి చెందకుండా నివారించడం ప్రస్తుతం అత్యవసర ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ సంక్షోభానికి చర్చలు, సంప్రదింపులే ఏకైక ఆచరణీయమైన పరిష్కార మార్గమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ చట్టాలు, అంతర్జాతీయ సంబంధాల విషయంలో ప్రాథమిక నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ ఇటీవల గల్ఫ్ రీజియన్‌లోని పలు దేశాల నేతలతో మాట్లాడారని తెలిపారు. ఉద్రిక్తతలు తగ్గించాలని, శత్రుత్వానికి ముగింపు పలకాలని కోరినట్లు వెల్లడించారు. ఘర్షణ ప్రారంభం నుంచే కాల్పుల విరమణకు, రాజకీయ పరిష్కారానికి పిలుపునిచ్చినట్లు చైనా పునరుద్ఘాటించింది. పశ్చిమాసియా వ్యవహారాలపై చైనా ప్రభుత్వ ప్రత్యేక రాయబారి ప్రస్తుతం ఆ రీజియన్‌లో ఉన్నారని, ఇరుపక్షాల మధ్య చర్చలను ప్రోత్సహించే లక్ష్యంతో దౌత్య ప్రయత్నాలు చేస్తున్నట్లు గువో జియాకున్ చెప్పారు. 'ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి శాశ్వత సభ్య దేశంగా, పశ్చిమాసియా దేశాల స్నేహితుడిగా చైనా ఎల్లప్పుడూ శాంతిని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంటుంది' అని పేర్కొన్నారు.

# భారత నౌకలకు హోర్ముజ్ జలసంధి మీదుగా వెళ్లేందుకు అనుమతి'- ఇరాన్ రాయబారి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ హోర్ముజ్ జలసంధి ద్వారా భారత్‌కు వేళ్లే నౌకలకు సురక్షిత మార్గం కల్పించనున్నట్లు భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలి స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య ఉన్న దీర్ఘకాలిక స్నేహం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హోర్ముజ్‌లో భారత్ నౌకలకు సురక్షిత ట్రాన్సిట్ అనుమతిస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన ఫతాలి భారత్ తమకు మంచి స్నేహితుడిని వారికి సురక్షిత మార్గం కల్పిస్తామని ధ్రువీకరించారు'భారత్-ఇరాన్ మధ్య స్నేహం ప్రత్యేకం'భారత్, ఇరాన్ మంచి స్నేహబంధం ఉందని, రెండు దేశాలకు పరస్పర ప్రయోజనాలు ఉన్నాయని ఫతాలి తెలిపారు. భారత్ ప్రజల బాధ తమ బాధగా భావిస్తామని, అదే విధంగా ఇరానీయుల పరిస్థితిని భారత్ కూడా అర్థం చేసుకుంటుందని పేర్కొన్నారు. రెండు దేశాలకు సాధారణ ప్రయోజనాలు, ఒకే విధమైన భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా ఇది కొనసాగుతుందన్నారు. ఈ కారణంగానే భారత్ తమకు సాయం చేస్తుందన్నారు'భారత ప్రభుత్వానికి సహకారం అందిస్తాం'ప్రాంతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వానికి సహకరించాలని ఇరాన్ ఉన్నతాధికారులు తమ రాయబార కార్యాలయానికి సూచించినట్లు ఫతాలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత ప్రభుత్వానికి అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. కాగా, తాజాగా భారత జెండాలున్న రెండు ఎల్?పీజీ (ద్రా+) రవాణా నౌకలను 'స్ట్రెయిట్ ఆఫ్ హర్మ్యూజ్' గుండా ప్రయాణించడానికి ఇరాన్ తాజాగా అనుమతించింది.హర్మ్యూజ్ జలసంధి మూసివేయలేదన్న ఇరాన్ ప్రతినిధిపశ్చిమ ఆసియాలో పెరుగుతున్న భద్రతా పరిస్థితుల నేపథ్యంలో భారత్, ఇరాన్ నాయకత్వం మధ్య జరిగిన సంభాషణ విజయవంతమైందని ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహీ తెలిపారు. రెండు దేశాల మధ్య జరిగిన

# అక్రమ సెల్లార్... అడ్డగోలు నిర్మాణం


## ఎస్సార్ నగర్ కమ్యూనిటీ హాల్ వెనుక నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం

**అమీర్పేట్ : మార్చి 14 (పీపుల్స్ న్యూస్)**
హైదరాబాద్ నగరంలో వరుసగా నిర్మాణ ప్రమాదాలు ఒక వైపు, అగ్ని ప్రమాదాలు మరో వైపు జరుగుతూ ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలుగుతున్నా కొందరు బిల్డర్లు మాత్రం ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డబ్బు సంపాదనే లక్ష్యంగా టౌన్ ప్లానింగ్ నిబంధనలను పక్కనపెట్టి అనుమతులకు విరుద్ధంగా అంతస్తులు పెంచుతున్న ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఎస్.ఆర్. నగర్ కమ్యూనిటీ హాల్ వెనుక వైపున ఉన్న ప్లాట్ నెంబర్ MIGH-2/A లో నిర్మిస్తున్న G+4 భవనం అక్రమ నిర్మాణంగా స్థానికుల దృష్టికి వచ్చింది. అనుమతులకంటే అధికంగా అంతస్తులు నిర్మిస్తున్నారని, అలాగే భారీ సెల్లార్ నిర్మాణం చేపట్టినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.ఈ నిర్మాణం వల్ల చుట్టుపక్కల నివాసాలకు భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో నిర్మాణాల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ నిర్మాణంపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



### - అనుమతి రెసిడెన్షియల్.. నిర్మాణం కమర్షియల్...

అమీర్పేట సర్కిల్ 39 టౌన్ ప్లానింగ్ శాఖ నుంచి రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతి తీసుకుని పూర్తిగా కమర్షియల్ భవనంగా మార్చుతున్న నిర్మాణం జరుగుతుంది.నిబంధనలను పక్కన పెట్టి షాపులు, కార్యాలయాల కోసం భవనాలను నిర్మించడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రెసిడెన్షియల్ అనుమతులతో నిర్మాణాలు చేపట్టి తరువాత వాటిని కమర్షియల్ వినియోగానికి మార్చడం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలుగుతోందని ప్రజలు అంటున్నారు. కమర్షియల్ అనుమతులు తీసుకోవాలంటే అధిక ఫీజులు చెల్లించాల్సి ఉండటంతో కొందరు బిల్డర్లు మరియు భవన యజమానులు రెసిడెన్షియల్ అనుమతులను తీసుకుని అడ్డదారిలో కమర్షియల్



భవనాలను నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు పెరిగితే పట్టణ ప్రణాళికకు భంగం కలగడంతో పాటు భవిష్యత్తులో ట్రాఫిక్, పార్కింగ్ వంటి సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకరిని చూసి మరొకరు అదే విధంగా అక్రమ నిర్మాణాలకు పాల్పడే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎస్సార్ నగర్ కమ్యూనిటీ హాల్ వెనుక నిర్మాణం జరుగుతున్న సెల్లార్ ను పరిశీలించి అక్రమ నిర్మాణం పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## హోర్ముజ్ దాటిన 2 భారత ఎల్పీజీ నౌకలు.. ఫలించిన భారత్ దౌత్యం

**న్యూఢిల్లీ:** హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించేందుకు భారత్‌కు చెందిన రెండు ఎల్పీజీ టాంకర్లకు ఇరాన్ అనుమతించింది. దీంతో భారత జెండాలున్న రెండు ఇంధన నౌకలు శనివారంనాడు హోర్ముజ్ జలసంధిని దాటి ఇండియాకు పయనమయ్యాయి. రెండు మూడు గంటల్లోనే హోర్ముజ్ మీదుగా భారత ఇంధన నౌకలకు అనుమతి లభించనున్నట్టు భారత్‌లోని ఇరాన్ రాయబారి చెప్పిన కొద్ది గంటలకే 'శివాలిక్', 'నందాదేవి' నౌకలకు ఆదేశం నుంచి గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఇరాన్, ఆ ప్రాంతంలోని ఇతర దేశాల సహకారంతో అత్యంత జాగ్రత్తగా జరిపిన ఆపరేషన్ ఇదని అధికార వర్గాలు తెలిపారు. కొద్దిరోజులుగా ఇండియా, ఇరాన్ నాయకత్వం మధ్య పలు రౌండ్ల చర్చల అనంతరం రెండు నౌకలకు హోర్ముజ్ మీదుగా వెళ్లేందుకు అనుమతి లభించడం ప్రాధాన్యం సంతరించుకుంది.హోర్ముజ్ జలసంధిలో 28 భారతీయ జెండాలతో ఉన్న నౌకలు చిక్కుకుపోవడంతో వాటిని సురక్షితంగా జలసంధి దాటించేందుకు భారత్ కొద్దిరోజులుగా ప్రయత్నాలు సాగిస్తోంది. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చితో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఇటీవల నాలుగు రౌండ్ల చర్చలు జరిపారు. ఫిబ్రవరి 28, మార్చి 5, 10, 12 తేదీల్లో ఫోనులో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతంఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్‌తో ఈనెల 12న ఫోనులో సంభాషించారు.భారత్‌కు బయలుదేరిన శివాలిక్ సుమారు 40,000 మెట్రిక్ టన్నుల గ్యాస్ లోడ్‌తో ఉండగా, నందాదేవి నౌకలోనూ పెద్దమొత్తంలో గ్యాస్ లోడ్ ఉంది. ఒమన్ నుంచి ఆఫ్రికాకు గ్యాసోలిన్‌తో వెళ్తున్న మరో భారత నౌక జాగ్ ప్రకాష్ సైతం హోర్మూజ్ జలసంధిని దాటేందుకు సిద్ధంగా ఉందని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ తెలిపారు. గల్ఫ్ ప్రాంతంలోని మర్చంట్, హార్బర్, ఆఫ్‌షోర్ నౌకల్లో సుమారు 23,000 మంది భారతీయ నావికులు పనిచేస్తున్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు- భారత్‌లో చిక్కుకుపోయిన విదేశీయులకు వీసా పొడిగింపు

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా విమాన ప్రయాణాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. గల్ఫ్ ప్రాంతంలో కొన్ని గగనతల మార్గాలు మూసివేయడం, విమానాల రద్దు వంటి పరిణామాల వల్ల అనేక మంది విదేశీయులు భారత్‌లోనే ఇరుక్కు పోయిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.భారత్‌లో చిక్కుకుపోయిన విదేశీయులకు వీసా పొడిగింపు ఇవ్వడంతో పాటు ఓవర్‌స్టే జరిమానాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. దుబాయ్‌లోని భారత కాన్సులేట్ జనరల్ ఆ విషయాన్ని ఎక్స్ ద్వారా వెల్లడించింది. పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాల కారణంగా ప్రయాణాలకు అంతరాయం ఏర్పడడంతో భారత్‌ను విడిచి వెళ్లలేని విదేశీయులకు ఉపశమనం కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంప్రకటన ప్రకారం, ప్రస్తుతం గడువు ముగియబోతున్న లేదా త్వరలో ముగియనున్న అన్ని రకాల భారత వీసాలు, ఈ-వీసాలను ఒక నెలపాటు ఉచితంగా పొడిగిస్తారు. ఆ పొడిగింపును సంబంధిత ప్రాంతాల ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులు కేసు వారీగా పరిశీలించి మంజూరు చేస్తాయి. విమాన మార్గాలు సవ్యంగా పునరుద్ధరించే వరకు విదేశీయులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.ఓవర్‌స్టే జరిమానాలు పూర్తిగా మాఫీఅలాగే, పశ్చిమాసియా ప్రాంతంలో జరుగుతున్న పరిణామాల కారణంగా భారత్‌లో ఉండిపోయిన విదేశీయులకు మరో పెద్ద ఉపశమనం కల్పించారు. 2026 ఫిబ్రవరి 28 తర్వాత వీసా గడువు ముగిసి భారత్‌లో కొనసాగినప్పటికీ, ఆ కారణంగా విధించే ఓవర్‌స్టే జరిమానాలను పూర్తిగా మాఫీ చేయాలని నిర్ణయించారు. సాధారణంగా వీసా గడువు ముగిసిన తర్వాత దేశంలో కొనసాగితే జరిమానాలు లేదా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుత పరిస్థితులు అసాధారణమైనవిగా భావించి సడలింపులు ఇచ్చారు.అదే సమయంలో ఇలాంటి పరిస్థితుల్లో భారత్‌ను విడిచి వెళ్లేందుకు అవసరమైన ఎగ్జిట్ పర్మిట్లను కూడా ఉచితంగా ఇవ్వనున్నారు. విమాన సర్వీసులు తిరిగి ప్రారంభమైన తర్వాత తమ దేశాలకు వెళ్లాలఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ సడలింపులు ఇచ్చినట్లు వెల్లడించారు. పశ్చిమాసియా ప్రాంతంలోంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం విదేశీ ప్రయాణికులకు పెద్ద ఉపశమనం కలిగించనుంది. వీసా పొడిగింపు, జరిమానా మాఫీ, ఉచిత ఎగ్జిట్ పర్మిట్లు, తాత్కాలిక ల్యాండింగ్ పర్మిట్లు వంటి చర్యలు ప్రస్తుతం ఇరుక్కుపోయిన ప్రయాణికులకు కొంత ఊరటనివ్వనున్నాయి. విమాన మార్గాలు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత విదేశీయులు తమ దేశాలకు తిరిగి వెళ్లేందుకు ఈ చర్యలు సహాయపడతాయని అధికారులు తెలిపారు.

## ఆదాయం ఒక్కటే సంపన్న శ్రేణికి కొలమానం కాదు

న్యూఢిల్లీ, మార్చి 14: ఉద్యోగాల్లో ఓబీసీ సంపన్న శ్రేణి( క్రీమీలేయర్) రిజర్వేషన్ల వర్తింపుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సంపన్న శ్రేణి నిర్ధారణకు కేవలం తల్లిదండ్రుల ఆదా యాన్ని పరిగణలోకి తీసుకుంటే సరిపోదని, ఆ ఉద్యోగాల హోదా, కేటగిరీలను కూడా చూడాలని స్పష్టం చేసింది. తల్లిదం డ్రుల ఆదాయం నిర్ణీత పరిధిని దాటినందున వారి పిల్లలు సంప న్నశ్రేణిలోకి వస్తారని, ఓబీసీ రిజర్వేషన్లు వారికి వర్తించవంటూ కేంద్ర ప్రభుత్వం చేసిన వాదనను తిరస్కరించింది. ఈ మేరకు జస్టిస్ పి.ఎ?స.నరసింహ, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం గురువారం తీర్పు ఇచ్చింది. ధర్మాసనం తరఫున జస్టిస్ మహదేవన్ తీర్పు రాశారు. యూపీఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినా, తల్లిదండ్రుల ఆదాయం ప్రకారం చూస్తే నాన్‌క్రీమీలేయర్ పరిధిలోకి రారని, అందువల్ల ఓబీసీ రిజర్వేషన్లు వర్తించవంటూ కొందరికి ఉద్యోగాలు ఇవ్వలేదు. బాధిత అభ్యర్థులు పలు హైకోర్టులు, ట్రైబ్యునళ్లను ఆశ్రయించగా అనుకూలంగా తీర్పులు వచ్చాయి. వీటిని సవాలు చేస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. కింది కోర్టుల తీర్పులను సమర్థించిన ధర్మాసనం...కేవలం ఆదాయాన్నే కాకుండా ఉద్యోగాల హోదాను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తెలిపింది.


Happy
1st Wedding
Anniversary
Srikanth Meghamala

# డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత లేదు - కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ మార్చి :** జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు. గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్.పీ.జీ సరఫరాలో ఎలాంటి లోటు లేదని, ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు. వికారాబాద్ జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లామరియు మండలం వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని, గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ లను ఎవ్వరైనా అక్రమంగా నిల్వ చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన అట్టి వ్యక్తులపైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని, బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 7 ( నిత్యావసర వస్తువుల పరిరక్షణ )చట్టం ప్రకారం కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**- సర్పంచ్ విజయ పవన్ యాదవ్**



**పరిగి మార్చి 15 :** మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని సర్పంచ్ విజయ పవన్ యాదవ్, అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా దోమ మండలం బొంపల్లి, గ్రామంలో గ్రామంలో మైనార్టీ నాయక ుడు ఖలీల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని మైనార్టీ సోదరీమణులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలు విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసంలో గత నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ పవిత్ర మైన రంజాన్ వేడుకలను మైనార్టీలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషదా యకమ న్నారు. ప్రతి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకునేందుకు కృషి చేయాలని ఆమె కోరారు

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి

**- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

**- కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్**



**పరిగి మార్చి 15 :**

రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి పౌరుడి బాధ్యత. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చు. ప్రజలు, పోలీసు, వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలని కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్, తెలిపారు. శనివారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్, వాహనాన తనిఖీలు నిర్వహించారు. అనంతరం వాహనాదారులకు, పలు సూచనలు చేసిన ఎస్ఐ రమేష్ కుమార్,

**- మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ప్రమాదం**

మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్‌కు వాహనంపై నియంత్రణ తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. ఇది మీ ప్రాణానికే కాక ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని ఎస్సై అన్నారు.

**- వాహన బీమా తప్పనిసరి**

ప్రతి వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉండటం తప్పనిసరి. ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ లేకపోతే ఆర్థిక నష్టం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వాహనదారులు తమ వాహన బీమాను ఎప్పటికప్పుడు పునరుద్ధరించుకోవాలన్నారు.

**- ట్రిపుల్ రైడింగ్ నిబంధనలకు విరుద్ధం**

మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించడం ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధం. ఇలా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మోటార్ సైకిల్ పై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలన్నారు.

**- హెల్మెట్ తప్పనిసరి**

హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు అత్యంత ముఖ్యమైనది. ప్రమాదం జరిగినప్పుడు తల గాయాల నుండి రక్షణ కలిగించేది హెల్మెట్ మాత్రమే. కాబట్టి డ్రైవర్ మరియు వెనుక కూర్చున్న వ్యక్తి ఇద్దరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.

**- నిబంధనల ప్రకారం లోడ్ తరలించాలి..**

వాహనాలలో సామర్థ్యానికి మించి సరుకులు లోడ్ చేయడం వల్ల వాహనం నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంటుంది. ఇది ప్రమాదాలకు కారణమవుతుంది. కాబట్టి వాహనదారులు నిబంధనలకు అనుగుణంగా మాత్రమే లోడును తీసుకెళ్లాలన్నారు.

**- అదనపు ప్రయాణికులు**

ఆటోలు, టాక్సీలు, ఇతర వాహనాలలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం ప్రమాదకరం. ఇలాంటి చర్యలు రోడ్డు ప్రమాదాలకు దారితీస్తాయి. కాబట్టి వాహనదారులు నిర్ణయించిన పరిమితిలోనే ప్రయాణికులను తీసుకెళ్లాలన్నారు.

**- ట్రాఫిక్ నియమాలు తప్పనిసరి పాటించాలి.**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులకు సహకరించాలి. మీ కుటుంబ సభ్యుల భద్రత కోసం జాగ్రత్తగా వాహనం నడపండని వాహనాదారులకు సూచించారు.

# బాలాజీ ఆస్పత్రి ఎదుట రోడ్లపై నిలుపుతున్న వాహనాలు

**- వాహనదారులకు తప్పని ఇబ్బందులు**


**- పార్కింగ్ స్థలాలు లేక ప్రజలకు తప్పని తిప్పలు**

**- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు**




**పరిగి మార్చి 12 :** పేరుకేమో పెద్ద ఆసుపత్రి, కానీ ఆస్పత్రికి వచ్చే వారి వాహనాలు నిలిపేందుకు మాత్రం పార్కింగ్ స్థలం, లేదు. వాహనాలు రోడ్లపై నిలపడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు చర్యలు తీసుకోవలసిన అధికారులు మాత్రం తమకేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారంటూ.. పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని బాలాజీ ఆసుపత్రి, కి పార్కింగ్ స్థలం లేక ఆస్పత్రికి వచ్చేవారు రోడ్లపై వాహనాలు నిలిపి గంటల తరబడి వాహనాలు తీయకపోవడంతో రాకపోకలోకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు అసలే జాతీయ రహదారి కావడంతో భారీ వాహనాలు వస్తే.. ట్రాఫిక్ జామవడంతో ఒక్కోసారి ట్రాఫిక్ స్తంభించి వాహనాలు, బారులు తీరడం తప్పడం లేదంటూ ప్రజలు ఆరోప స్తున్నారు. ఆస్పత్రి ముందు ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వాహనాలు, నిలిపితే వాహనాదారులతో పాటు వివిధ కళాశాలలు, పాఠశాలల, విద్యార్థులు, రాకపోకలకు సైతం ఇబ్బందులు తప్పడం లేదంటూ వాపోతున్నారు. ఫుట్ పాత్, పై ద్విచక్ర వాహనాలు, రోడ్డు, మీద కార్లు ఆటో, లు నిలుపుతున్నారు. అంతేకాకుండా ఆసుపత్రికి వచ్చేవారు ఇతర షాపు,ల ముందు వాహనాలు నిలపడంతో వారు సైతం ఇబ్బందులు పడుతున్నట్టు చెప్తున్నారు. ప్రతి రోజు ఇక్కడి ట్రాఫిక్ సమస్యను మున్సిపల్ అధికారులు, పోలీసులు, చూస్తున్నప్పటికీ తమకేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా దృష్టి సారించి పార్కింగ్ లేకుండా ఆస్పత్రులు, నిర్వహిస్తూ రోడ్లపై వాహనాలు నిలిపి వాహనా దారులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆస్పత్రుల, యజమాన్యంపై చర్యలు తీసుకోని ట్రాఫిక్, సమస్య, ను అరికట్టాలని పట్టణ ప్రజలు, వాహనదారులు, కోరుతున్నారు.

# జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండి సరిగ్గా పనిచేయాలంటే.. ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి..



ఫైబర్ శరీరానికి చాలా అవసరం. జీర్ణవ్యవస్థకు ఫైబర్ ఒక రాజు వంటిది అని చెప్పవచ్చు. కానీ అన్ని ఫైబర్‌లు ఒకేలా ఉండవు. ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరంతో పాటు అజీర్తి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కనుక కడుపుకు ఇబ్బంది లేకుండా, కడుపు ఉబ్బరం రాకుండా, శరీరానికి స్థిరమైన శక్తిని ఇచ్చే అధిక ఫైబర్ ఉన్న స్నాక్స్ తీసుకోవడం మంచిది అని వైద్యులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు చాలా మందిలో సాధారణంగా కనిపిస్తాయి. అలాంటి వారు ఈ స్నాక్స్ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అమెరికన్ డైటరీ గైడ్‌లైన్స్ ప్రకారం, రెండు సంవత్సరాల పైబడిన వ్యక్తులు రోజుకు తీసుకునే ప్రతి 1,000 కేలరీలకు సుమారు 14 గ్రాముల ఫైబర్ తీసుకోవాలి. 12 నెలల నుంచి 23 నెలల మధ్య ఉన్న పిల్లలకు రోజుకు 19 గ్రాముల ఫైబర్ ఇవ్వాలి. ఫైబర్ ఆరోగ్యానికి చాలా అవసరం అయినప్పటికీ, అధిక ఫైబర్ ఉన్న ప్రతి ఆహారం సులభంగా జీర్ణం అవ్వాలని లేదు. కనుక తరచూ కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడే వారు జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే విత్తనాలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలు, పండ్లు తీసుకోవడం మంచిది. ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గించి జీర్ణ వ్యవస్థకు మేలు చేసే కొన్ని ఆహారాల గురించి ఇప్పుడు తె లు సు కుం దా ం. వి త్త నా లు , గింజలు..గుమ్మడికాయ గింజలు, సబ్జా గింజలు, పొడి చేసిన అవిసె గింజలు, చియా గింజలు వంటి వాటిలో ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. అలాగే కొన్ని రకాల గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ సులభంగా జీర్ణమవుతాయి. వాల్‌నట్స్, డ్రై రోస్టెడ్ పల్లీలు, మఖానా వంటివి సులభంగా జీర్ణమవ్వడంతో పాటు వీటిలో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే బటర్, నెయ్యి వంటివి వేయకుండా ఎయిర్ పాప్ చేసిన పాప్ కార్న్ వంటి స్నాక్స్ కూడా తీసుకోవచ్చు. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు సులభంగా జీర్ణమవుతాయి. అదే విధంగా స్ప్రౌటెడ్ బ్రెడ్, సవర్డో బ్రెడ్, స్టీల్-కట్ ఓట్స్ వంటి సంపూర్ణ ధాన్యాలతో చేసిన ఆహారాలు కూడా జీర్ణవ్యవస్థకు అనుకూలంగా ఉండడంతో పాటు శరీరానికి ఎక్కువసేపు శక్తిని అందిస్తాయి. టెంపెహ్, ఫర్మ్ లేదా ఎక్స్‌ట్రా-ఫర్మ్ టోఫు వంటి మొక్క ఆధారిత ప్రోటీన్ ఆహారాలు సంతృప్తికరమైనవి. ఇవి తక్కువ ఉబ్బరాన్ని కలిగిస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే డైట్‌తో కలిపి తింటే కడుపుకు తేలికగా ఉంటుంది.

# రాత్రి పూట తినే సమయాన్ని కాస్త మారిస్తే చాలు.. ఎంతో మేలు జరుగుతుంది..




రక్తపోటు, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ప్రస్తుతం చాలా సాధారణ సమస్యలుగా మారాయి. ప్రకారం, 2024 నాటికి ప్రపంచవ్యాప్తంగా 30-79 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న సుమారు 1.4 బిలియన్ మంది హైపర్‌టెన్షన్ తో బాధపడుతున్నారని వెల్లడైంది. అలాగే 2022లో దాదాపు 830 మిలియన్ మంది డయాబెటిస్ తో జీవిస్తున్నారని తేలింది. కాబట్టి ఈ రెండు సమస్యలను నియంత్రించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ఇటీవల చేపట్టిన ఓ కొత్త అధ్యయనం ప్రకారం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తినడం ఆపితే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడే అవకాశం ఉంది. ఈ అధ్యయనం కేవలం తినే సమయాన్ని మారిస్తే చాలు..శరీరం సర్కేడియన్ రిథమ్ అనే సహజ జీవ గడియారాన్ని అనుసరిస్తుంది. ఇది నిద్ర, మెటబాలిజం, గుండె పనితీరు, హార్మోన్ విడుదల వంటి ప్రక్రియలను నియంత్రిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల ఈ వ్యవస్థ దెబ్బతింటుంది. ఎందుకంటే ఆ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకుని మరమ్మత్తు పనులు చేయాలి. కానీ తినడం వల్ల జీర్ణక్రియ కొనసాగుతుంది. దీంతో రక్తపోటు పెరగడం, రక్తంలో చక్కెర నియంత్రణ తగ్గడం జరుగుతుంది. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారిని నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపమని, లైట్లు తగ్గించాలని, రాత్రి 13 నుంచి 16 గంటల వరకు ఉపవాసం ఉండేలా సూచించారు. కేలరీలు తగ్గించకుండా కేవలం తినే సమయాన్ని మార్చడం ద్వారా గుండె, మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా మధ్య వయస్సు, వృద్ధులలో ఇది ఎక్కువ ప్రయోజనం చూపించింది. శరీరంలోని సహజ నిద్ర-జాగరణ రిథమ్‌కు అనుగుణంగా ఉపవాస సమయాన్ని అమలు చేస్తే గుండె, మెటబాలిజం, నిద్ర మధ్య సమన్వయం మెరుగుపడి గుండె ఆరోగ్యం కూడా రక్షించబడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.రక్తపోటు, హార్ట్ రేట్‌లలో మెరుగుదల..ఈ పరిశోధనలో 36 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న 39 మంది పెద్దలను పాల్గొనేలా చేశారు. వీరికి డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా ఉంది. వీరిని రెండు గ్రూపులుగా విభజించి ఈ పరిశోధనలు చేశారు. ఒక గ్రూపు వారిని రాత్రి 13-16 గంటలు ఉపవాసం ఉండేలా, మరో గ్రూపు వారిని 11-13 గంటలు ఉపవాసం ఉండేలా చూశారు. రెండు గ్రూపుల వారూ నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపి, లైట్లు తగ్గించమని సూచించారు. ఈ పరిశోధనల ప్రకారం వారిలో రాత్రి సమయంలో రక్తపోటు 3.5% వరకు తగ్గింది. అలాగే రాత్రి సమయంలో హార్ట్ రేట్ 5% వరకు తగ్గింది. తద్వారా ఇది గుండెపై ఒత్తిడిని కూడా తగ్గించింది. వీటితో పాటు పరిశోధనల్లో పాల్గొన్న వారిలో రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడింది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగింది. రాత్రి సమయంలో కార్టిసాల్ హార్మోన్ తగ్గి మెటబాలిజం సమతుల్యం అయ్యింది.రాత్రిపూట తేలికైన ఆహారం తినాలి..పరిశోధకుల ప్రకారం, నిద్రకు అనుగుణంగా ఉపవాస సమయాన్ని పెంచడం అనేది గుండె, మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచే సులభమైన జీవనశైలి మార్పుగా ఉపయోగపడుతుంది. ఇక ఈ అధ్యయనంలో 39 మంది మాత్రమే పాల్గొన్నారు. ఇది 7.5 వారాల పాటు మాత్రమే కొనసాగింది. పాల్గొన్నవారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. అందువల్ల మరింత పెద్ద స్థాయి పరిశోధనలు అవసరం. అలాగే షిఫ్ట్‌లో పనిచేసేవారు లేదా తినే అలవాట్ల సమస్యలున్నవారికి ఈ పద్ధతి సరిపోకపోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇక 3 గంటల నియమాన్ని పాటించే విధానాన్ని కూడా నిపుణులు తెలియజేస్తున్నారు. రాత్రి 10 గంటలకు నిద్రపోతే, సాయంత్రం 7 గంటలలోపే భోజనాన్ని తీసుకోవడం పూర్తి చేయాలి. తేలికైన ఆహారం తీసుకోవడం మంచిది. పప్పు, పనీర్ కూర, గ్రిల్ చేసిన చికెన్, సలాడ్ వంటి ఆహారాన్ని తీసుకోవాలి. నిద్రకు మూడు గంటల ముందు నుండే లైట్ల వెలుతురు తగ్గించాలి. మొబైల్, స్క్రీన్ ఉపయోగం తగ్గించాలి. గోరువెచ్చని నీరు లేదా హెర్బల్ టీ వంటి వాటిని తాగడం మంచిది.అలాగే వీకెండ్స్‌లో కూడా అదే నిద్ర సమయాన్ని పాటించాలి. బయటకు వెళితే ముందుగానే భోజనం చేయడం లేదా తేలికైన స్నాక్స్, గింజలు వంటి వాటిని తీసుకెళ్లడం చేయాలి. నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపడం వంటి చిన్న అలవాటు మార్పు కూడా రక్తపోటు, రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుందని, ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉపయోగపడే సులభమైన జీవనశైలి మార్పుగా భావించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# అనంతపురం జిల్లా శెట్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సంచలనం

**సృష్టించిన బాలుడి హత్య కేసులో గౌరవ ప్రిన్సిపల్ జిల్లా కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది.**
**సంచలనం: 11 ఏళ్ల బాలుడి హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు**

**శెట్టూరు మండలం మార్చి 14**:అనంతపురం జిల్లా కోర్టు సంచలన తీర్పు.. పోలీసుల దర్యాప్తుకు దక్కిన విజయం అనంతపురం, మార్చి 12, 2026:భూమి తగాదాల నేపథ్యంలో కేవలం ఒక మామిడి పండు, కొన్ని వేరుశనగ కాయల విషయంలో తలెత్తిన వివాదం ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్న ఘటనలో దోషులకు కఠిన శిక్ష పడింది. శెట్టూరు మండలం, తిప్పనపల్లి గ్రామంలో 2022లో జరిగిన విష్ణువర్ధన్ (11) హత్య కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ అనంతపురం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి శ్రీ ఈ. భీమారావు గారు నేడు తుది తీర్పు వెల్లడించారు.కేసు పూర్వాపరాలు (సంఘటన నేపథ్యం):
తేదీ: 06/04/2022 మధ్యాహ్నం 02:30 గంటలకు.స్థలం: తిప్పనపల్లి గ్రామం, శెట్టూరు మండలం.
వివాదం: గొల్ల ఈరన్న కుమారులైన సన్న ఈరన్న, గొల్ల చిత్తప్పల మధ్య భూమి పంపకాల విషయంలో గొడవలు ఉన్నాయి.హత్య ఉదంతం: సన్న ఈరన్న కుమారుడు విష్ణువర్ధన్ (11) తన




చిన్నాన్న చిత్తప్ప తోటలోకి నీళ్లు తాగడానికి వెళ్లి, అక్కడ ఒక మామిడిపండు, కొన్ని వేరుశనగలు తీసుకున్నాడు. దీనిపై చిన్నాన్న ప్రశ్నించగా.. "ఈ తోటలో నాకు కూడా హక్కు ఉంది" అని బాలుడు సమాధానమిచ్చాడు. ఘాతుకం: ఆగ్రహానికి గురైన గొల్ల చిత్తప్ప, బాలుడి తాతయ్య ఈరన్న, మామ మురుకుందప్ప కలిసి బాలుడిని కొట్టి, తాడుతో మెడకు ఉరి బిగించి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని టార్పాలిన్ పట్టాలో చుట్టి గడ్డివాములో దాచిపెట్టారు.న్యాయస్థానం విధించిన శిక్షలు:సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నిందితులకు కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధించారు:। ముద్దాయి । శిక్ష । జరిమానా । జరిమానా చెల్లించని యెడల ।A1 (ఒకటవ ముద్దాయి) । జీవిత ఖైదు । 25,000 । 3 నెలల అదనపు శిక్ష ।A2 (రెండవ ముద్దాయి) । జీవిత ఖైదు । 50,000 । 3 నెలల అదనపు శిక్ష ।A3 (మూడవ ముద్దాయి) । జీవిత ఖైదు । ? 10,000 । 3 నెలల అదనపు శిక్ష ।పోలీసుల చొరవ – ప్రాసిక్యూషన్ విజయం:ఈ కేసులో నిందితులకు శిక్ష పడటంలో అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS గారి పర్యవేక్షణలో పోలీసు యంత్రాంగం మరియు న్యాయ విభాగం సమన్వయంతో పనిచేసాయి. దర్యాప్తు: అప్పటి సెట్టూరు ఎస్ఐ యువరాజు కేసు నమోదు చేయగా, కళ్యాణదుర్గం సిఐ కె. శ్రీనివాసులు సమగ్ర దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు.పర్యవేక్షణ: జిల్లా కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ విజయభాస్కర్ గౌడ్, కళ్యాణదుర్గం రూరల్ సిఐ నీలకంఠేశ్వర్ కేసును నిరంతరం పర్యవేక్షించారు. ప్రాసిక్యూషన్: పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి వనమాల సుబ్బలక్ష్మి గారు 9 మంది సాక్షులను విచారించి, నేరాన్ని నిరూపించడంలో కీలక పాత్ర పోషించారు.ప్రశంసల జల్లు:సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టి, కేసు విజయవంతం కావడానికి కృషి చేసిన కోర్టు మానిటరింగ్ సిస్టం లైజన్ ఆఫీసర్లు వై. మారెన్న (ఉూ×), ఎస్. మల్లిరెడ్డి (ఉూ×), కానిస్టేబుళ్లు కృష్ణమోహన్, రామమోహన్, కుళ్లాయి స్వామిలను జిల్లా ఎస్పీ గారు మరియు కళ్యాణదుర్గం డిఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# జగనన్న లేఔట్ లో దాహం కేకలు

**చిమ్మ చీకట్లో జగనన్న లేఅవుట్లు**
**కనీస మౌలిక సదుపాయాల కల్పనలు దరిదాపుల్లో కనబడట్లేదు.**
**రేషన్ సదుపాయాన్ని కాలనీవాసులకు కల్పించాలి**
**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**
**ప్రజా సమస్యల్ని విన్న వైసిపి నేతలు**

**ఎన్టీఆర్ జిల్లా మార్చి 14**
జగ్గయ్యపేట పట్టణం, బలుసుపాడు రోడ్డు, జగనన్న లేఅవుట్ – 2 లో సరైన మౌలిక సదుపాయాలు లేవని విషయాన్ని తెలుసుకొని ఈరోజు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) మరియు పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ స్థానిక నాయకులు కలిసి పర్యటించి అక్కడ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ప్రధాన సమస్యలు :– నీటి సమస్య సుమారుగా 400 ఇల్లు నివాసం ఉంటున్న ప్రజలకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు, నీటి కోసం ఆనాడు వైసిపి ప్రభుత్వం లో పాలేరు ద్వారా మోటర్ తో నీటి సదుపాయాన్ని కల్పించడం జరిగింది. కానీ క్రమేపి అది అగంతులకు, దొంగలకు వైర్లు కట్ చేయడం మరియు ఇప్పుడు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పాలేరులో నీటి పారుదల లేకపోవడంతో దుర్వాసన వస్తున్నాయి.
ప్రజలు నీటి సమస్య పరిష్కారంగా ఒక బోరు వేపించవలసిందిగా కోరారు.
వీధి దీపాలు సమస్య
రెండో సమస్య జగనన్న లేఅవుట్లో వీధి దీపాలు వెలగట్లేదు,



రాత్రుల సమయంలో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు, వీధి దీపాలు త్వరితగతన అమర్చాలని తెలిపారు.
రేషన్ సమస్య
రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి,కాలనీవాసులు రేషన్ తీసుకోవాలంటే మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జగ్గయ్యపేట పట్టణానికి వెళ్లి తీసుకోవాల్సి వస్తుంది, దీనితో వృద్ధులు ఆడవాళ్లు ఇబ్బంది పడుతున్నారు, దీనికి పరిష్కారంగా కాలనీలో ఒక రేషన్ షాప్ ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు అందజేయాలని కోరారు.
అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మాటలకే పరిమితం తప్ప ప్రజల సమస్యలు కనబడవు అని అన్నారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు.జగ్గయ్యపేట మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అయిందని మీరే అన్నారు కానీ ఇక్కడ కాలనీవాసులు చూస్తుంటే ఎక్కడో 50 సంవత్సరాల క్రితం



మారుమూల గ్రామంలో ఉన్నట్టుగా నీటి కోసం పాలేరు కుపోయి బకెట్ బిందెలతో తీసుకొని రావాల్సిన పరిస్థితి. ఎక్కడ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ అని ఎద్దేవా చేశారు.ఈ నీటి సమస్య, విద్యుత్ దీపాలు, రేషన్ సమస్యలు అన్ని వారం లోపల పరిష్కరించకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర చేనేత విభాగ అధికార ప్రతినిధి పెంటి శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కీసర లోకేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి, పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, సీనియర్ నాయకులు లాహోరి బద్దు నాయక్, స్థానిక నాయకులు జక్కులూరి సురేష్, ఆనందరావు, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి ప్రభువు, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు అన్నేపాక మురళి, వార్డు అధ్యక్షులు గుంజ రోశయ్య, మన్నే అప్పారావు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఉసా సురేష్, జిల్లా పంచాయతీరాజ్ కార్యదర్శి శీలం మంగారావు, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు షేక్ దూదాబి, షేక్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణంలో 25వ వార్డు క్రిస్టియన్‌పేటలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా మార్చి 14**
జగ్గయ్యపేట పట్టణంలోని 25వ వార్డు క్రిస్టియన్‌పేట ప్రాంతంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం,మున్సిపల్ కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా అక్కడి ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, అవసరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్ల పరిస్థితి, పారిశుద్ధ్యంపై ఎమ్మెల్యే కి వివరించారు.ప్రజలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పింఛన్లను ప్రతి నెల సమయానికి పంపిణీ చేయడం, పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పట్టణంలో తాగునీటి సరఫరాను మెరుగుపరచడం, డ్రైనేజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య పనులను మరింత



వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అమృత్ 2.0 వంటి పథకాల ద్వారా నీటి సరఫరా మరియు ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం మాట్లాడుతూ ఎమ్మెల్యే మార్గదర్శకత్వం లో జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం



మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కర్ల శాంత కుమారి జోజి, ఇర్రి నరసింహారావు, మల్లెల కొండయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, గోగుల సీతారాములు, గుంటూరు సోములు, పేరం సైదేశ్వరరావు, దువ్వల రామకృష్ణ,తాటి రామారావు, కాకాని అశోక్, కొలుకులపల్లి యువరాజ్, పెయింటర్ కోటి, పణితి ఆనంద్ మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జెపి యూత్ వారి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు.

**ఎన్టీఆర్ జిల్లా మార్చి 14** జంగారెడ్డిగూడెంకు చెందిన జయప్రకాష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఇలియాస్ (మర్కస్) మసీదులో ఇఫ్తార్ విందు ఇవ్వటమైనది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు పొదిలి ఉమాపణేశ్వర్ శర్మ మాట్లాడుతూ యూత్ తరఫున ప్రతి సంవత్సరం హిందువుల పండగలు అయినా శ్రీరామనవమి, ఉగాది, శ్రీకృష్ణాష్టమి లాంటి పండుగలు నిర్వహిస్తూ ఉంటాము. ఈ సంవత్సరం ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ఎంతో కఠినాది కఠినంగా నిర్వహించే ఉపవాస





దీక్ష విరమణ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ఇఫ్తార్ విందు ఇవ్వటం ఆనందంగా ఉంది. జేపీ యూత్ తరఫున ప్రతి సంవత్సరం కూడా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తాము. హిందూ ముస్లింలు ఐక్యంగా ఉండాలని ఒకరి పండగలు ఒకరు నిర్వహించుకోవాలని కోరారు. ముస్లిం నాయకులు అబ్దుల్ నబీ మాట్లాడుతూ హిందూ ముస్లింలు ఐక్యంగా ఉండాలని ఇద్దరి మధ్య ఏ విధమైన విభేదాలు రాకుండా ముస్లింల పండుగలు హిందువులు హిందువుల పండుగలు ముస్లింలు అందరూ కలిసి చేసుకోవాలని భారతదేశం సెక్యులర్ దేశమని తెలిపారు. హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా ఈరోజు జెపి యూత్ సభ్యులు ఈ ఇఫ్తార్ విందు ఇచ్చినందుకు ముస్లిం సమాజం తరఫున జెపి యూత్ వారికి అభినందనలు తెలియజేస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ అధ్యక్షులు షేక్ పర్వేజ్, షేక్ ముస్తాక్, షేక్ ముస్తఫా, షేక్ పీరు సాహెబ్, షేక్ యాకోబ్, వేములపూడి నాగరాజు, కొండేటి నాగు, బొంగు నాగేశ్వరరావు, జుజ్జూరి శ్రీనివాస్ రెడ్డి,భవిరిశెట్టి మురళీకృష్ణ, నిమ్మగడ్డ శ్రీనివాస్, మారిశెట్టి రాధాకృష్ణ భద్రాచలం జ్యోతి కుమార్ నవుడు దుర్గారావు పాకనాటీ కాశి, ఈర్ని శ్రీరామ్ పమిడిష్టటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడి వద్దకు స్వయంగా వెళ్లి అర్జీ స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 14** పెనుగంచిప్రోలు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ఒక దివ్యాంగుడి వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి అతని సమస్యను ఆప్యాయంగా అడిగి తెలుసుకుని అర్జీని స్వీకరించారు. అర్జీదారుడు తనకు జీవనోపాధి మరియు దైనందిన అవసరాలకు ఉపయోగపడే విధంగా బ్యాటరీ సైకిల్ అందించాలని కోరగా, ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే బ్యాటరీ సైకిల్ తెప్పించి అందజేస్తానని హామీ ఇచ్చారు.దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అవసరమైన వారికి సహాయం అందేలా తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు.

## వెంకటేశ్వరరావు-శ్రీదేవి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారి సతీమణి సుధారాణి





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 14** జగ్గయ్యపేట పట్టణం ఎన్ జీఓ'ఎస్ కాలనీ నందు హెచ్.ఎం.మాస్టర్ చిత్రాల వెంకటేశ్వరరావు–శ్రీదేవి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు వారి సతీమణి సుధారాణి ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి శీలం మంగారావు, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## పాగోలు స్నిగ్ధ స్వప్నిక వాగ్దేవి కళాశాల విద్యార్థిని 2019 సంవత్సరంలో . సంపాదించి ఆంధ్ర యూనివర్సిటీ లో






**ఎన్టీఆర్ జిల్లా మార్చి 14** జగయ్యపేట పట్టణంలోని పాగోలు స్నిగ్ధ స్వప్నిక వాగ్దేవి కళాశాల విద్యార్థిని 2019 సంవత్సరంలో . సంపాదించి ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం నందు ఎలక్ట్రికల్ బ్రాంచ్లో ఇంజనీరింగ్ పూర్తి చేసి, ఆల్ ఇండియా లెవెల్ 2025 గేట్ ఎంట్రన్స్ లో 716వ ర్యాంకు ను పొంది, సెంట్రల్ గవర్నమెంట్ వారి మహరత్న కంపెనీ పవర్ గ్రిడ్ నందు ఇంజనీర్ ట్రైనీగా ఉద్యోగము పొందినందున వీరిని కళాశాల యాజమాన్యం అభినందించారు.ప్రభుత్వ ఉద్యోగాలు పొందటం కష్టం గా ఉన్న ఈ రోజుల్లో మా కళాశాల విద్యార్థులు ఎందరో ప్రభుత్వ ఉద్యోగాలు పొందటం చాలా సంతోషం గా ఉందని బుస్సా సురేష్, సరిత అన్నారు.వీరి తల్లిదండ్రులు ఇమ్మానుయేలు, ఉషా హరిణి ప్రభుత్వ ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారు. వాగ్దేవి కాలేజ్ లో స్వప్నిక ఇంటర్ లో సాధించిన మార్కులు ఎంసెట్ ర్యాంక్ ద్వారానే ఈ సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసర్ గ్రేడ్ సాధ్యం అయిందని వారు వివరించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కరెస్పాండెంట్ డాక్టర్ బుస్సా సురేష్ సరిత స్వప్నిక ను జగ్గయ్యపేట కిగర్వకారణం అని అభినందించారు

## శ్రీ పెద్దమ్మ తల్లి శ్రీ గంగానమ్మ తల్లి పోతురాజు మొసలి వాహనం ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తన్నీరు నాగేశ్వరరావు





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 14**
వత్సవాయి మండలం పొల్లంపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి శ్రీ గంగానమ్మ తల్లి పోతురాజు మొసలి వాహనం ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్నా)వారితోపాటు గ్రామ సర్పంచ్ మాదుగుల లజర్, గ్రామ పార్టీ అధ్యక్షులు తమ్మినేని ప్రదీప్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి శీలం మంగారావు, మండల విద్యార్థి, సోషల్ మీడియా, బీసీ అనుబంధ విభాగాల అధ్యక్షులు అధ్యక్షులు పల్లెబోయిన ఉమారావు బరిగెల వినోద్, రాగం కోటయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు

# మన ఇతిహాసాల్లోని మహనీయ మహిళా మణుల గురించి తెలుసుకుందామా?




ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవటం ఆనవాయితీ! మహిళ ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక శక్తి. సృష్టికి ఆరంభం జరిగింది దుర్గాదేవి శక్తి స్వరూపంతోనే అని పురాణాలు వివరిస్తున్నాయి. సమస్త లోకాలు, త్రిమూర్తులు కూడా ఈ శక్తి నుంచి ఉద్భవించాయని తెలుస్తోంది. అసలు మన దేశంలో మహిళలకు అతి ప్రాచీన కాలం నుంచి సముచిత స్థానం లభిస్తూనే ఉంది. ఎందరో పురాణ మహిళలు తమ తపఃశక్తితో, పాతివ్రత్యంతో, ధీరోదాత్తమైన యుద్ధ నైపుణ్యాలతో చరిత్రలో నిలిచిపోయారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా పురాణాలలో ప్రసిద్ధి చెందిన మహిళ మూర్తులను గురించి తెలుసుకుందాం.పురాణాలలో మహిళల పాత్రలుమన పురాణాలలో మహిళల పాత్రలను ఎంతో ఉన్నతంగా, వ్యక్తిత్వం ఉన్నవారిగా తీర్చిదిద్దారు. యుగాల క్రితమే మహిళల ఔన్నత్యాన్ని గుర్తించిన దేశంగా భారతదేశం ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఇందుకు ఉదాహరణగా నిలిచే కొన్ని పురాణ పాత్రలను పరిశీలిద్దాం.సీతాదేవివాల్మీకి మహర్షి లోకానికి అందించిన అద్భుత కావ్యం రామాయణం. రామాయణంలో శ్రీరాముడు ఎంత గొప్పవాడో అంతే ఔన్నత్యం కలిగిన పతివ్రతా శిరోమణి సీతమ్మ తల్లి. జనక మహారాజు ఇంట పెరిగిన అయోనిజ సీతమ్మ తల్లి. స్వయంవరంలో రాముని వరించి అతని చిటికెన వేలు పట్టుకుని ఆనందంగా అయోధ్యలో ప్రవేశించిన సీతమ్మ తల్లి రామునితో వనవాసానికి కూడా అంతే ఆనందంగా వెళ్లి తన పాతివ్రత్య ధర్మాన్ని చాటుకుంది. రావణాసురుడు అపహరించి లంకలో పెట్టినప్పుడు అంత కష్టంలో కూడా సీతమ్మ ధైర్యం కోల్పోలేదు. తనను బెదిరించడానికి వచ్చిన రావణాసురునికి తనకు మధ్య గడ్డి పరక అడ్డం పెట్టి 'రాముని ముందు నీ విలువ ఇంతే! అని తేల్చి చెప్పిన ధైర్యశాలి సీతమ్మ. లోకుల మాటలతో అపకీర్తి వస్తుందని తనను త్యజించిన శ్రీరాముని నిందించకుండా రాముని రాజధర్మానికి అడ్డురాకుండా భూమాత లో కలిసిపోయిన త్యాగశీలి సీతమ్మ. మహిళల్లో మణిపూస వంటి సీతమ్మను మించిన మహిళ ఇంకొకరు ఉండరని చెప్పడం అతిశయోక్తి కాదు.ద్రౌపదిమహాభారతం ఇతిహాసం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది ద్రౌపది. ద్రుపద మహారాజు ఆచరించిన యజ్ఞకుండం నుంచి ఉద్భవించిన శక్తి స్వరూపం యాజ్ఞసేనిగా పేరొందిన ద్రౌపది. మత్స్యయంత్రాన్ని ఛేదించిన పాండవ మధ్యముడు అర్జునుని ద్రౌపది స్వయంవరంలో వరిస్తుంది. అయితే కుంతీదేవి మాటలకు కట్టుబడి పంచపాండవులకు ధర్మపత్నిగా మారడం వెనుక కారణం గత జన్మలో ఆమె పొందిన వరమే!నిండు సభలో అవమానం శకునితో మాయాజూదంలో ఓటమి పాలైన ధర్మరాజు ద్రౌపదిని కూడా జూదంలో పణంగా పెట్టి ఓడిపోతాడు. ఆ సమయంలో దుర్యోధన, దుశ్శాసనులు ద్రౌపదిని నిండు కౌరవ సభలో అవమానిస్తే, పరాక్రమవంతులైన ఐదుగురు భర్తలు ఉండి కూడా వారు నిస్సహాయంగా ఉండిపోతే, ద్రౌపది మాత్రం ధైర్యం కోల్పోకుండా శ్రీకృష్ణుని ప్రార్థించి తన అభిమానాన్ని కాపాడుకుంటుంది. పాండవులతో కలిసి అరణ్య, అజ్ఞాత వాసాలు చేస్తున్న సమయంలో కూడా ఎన్నో ఆపదలు ఎదురైనా మొక్కవోని దీక్షతో ధైర్యంగా ఎదుర్కొన్న ధీరురాలు ద్రౌపది. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులచే కౌరవ వంశం నాశనమవు తుంది. ఆ సమయంలో అశ్వత్తమ మాయోపాయంతో ఉపపాండవులను సంపఅందించిన అద్భుత కావ్యం రామాయణం. రామాయణంలో శ్రీరాముడు ఎంత గొప్పవాడో అంతే ఔన్నత్యం కలిగిన పతివ్రతా శిరోమణి సీతమ్మ తల్లి. జనక మహారాజు ఇంట పెరిగిన అయోనిజ సీతమ్మ తల్లి. స్వయంవరంలో రాముని వరించి అతని చిటికెన వేలు పట్టుకుని ఆనందంగా అయోధ్యలో ప్రవేశించిన సీతమ్మ తల్లి రామునితో వనవాసానికి కూడా అంతే ఆనందంగా వెళ్లి తన పాతివ్రత్య ధర్మాన్ని చాటుకుంది. రావణాసురుడు అపహరించి లంకలో పెట్టినప్పుడు అంత కష్టంలో కూడా సీతమ్మ ధైర్యారారిస్తే బిడ్డలను కోల్పోయిన ఒక సాధారణ మాతృమూర్తిగా వేదన చెందుతుంది. కానీ చివరకు వారు కారణ జన్మలని, అందుకే వారు వచ్చిన చోటికే తిరిగి వెళ్లారని తెలుసుకుని ఊరట చెందుతుంది. పాండవులతో కలిసి స్వర్గారోహణ చేసే సమయంలో ముందుగా తనువు చాలించింది ద్రౌపదినే! అడుగడుగునా ధైర్యం, ఆత్మాభిమానం కలగలిసిన ద్రౌపది పురాణాలలో ఒక శక్తివంతమైన మహిళ.ఇలా చెప్పుకుంటూ పోతే రుక్మిణి, సత్యభామ, సావిత్రి, సుమతి అనసూయ, అహల్య ఒకరా! ఇద్దరా! ఎందరో మహిళామణులు! అందరికీ వందనాలుమహిళ దినోత్సవ శుభాకాంక్షలుముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఇంట్లో ఈ ఐదు జంతువుల చిత్రాలు ఉంటే.. మీ జీవితంలో డబ్బుకు లోటే ఉండదు..!



వాస్తు శాస్త్రం ఇంటి నిర్మాణం, గది అమరికలు మాత్రమే కాకుండా ఇంట్లో ఏర్పడే వాస్తు దోషాలు, వాటి ప్రభావాలు, పరిష్కారాల గురించి కూడా మార్గదర్శకత్వం ఇస్తుంది. వాస్తు ప్రకారం ఇంట్లో దోషాలు ఏర్పడితే ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం, కుటుంబ కలహాలు, మానసిక ఆందోళనలు వంటి సమస్యలు తలెత్తవచ్చని చెబుతారు. అయితే సరైన మార్పులు, ప్రతీకాత్మక వస్తువులు లేదా విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా సానుకూల శక్తిని పెంచవచ్చని నమ్మకం. వాస్తు శాస్త్రం ప్రకారం కొన్ని జంతువులు, పక్షులు పవిత్రతకు, శుభానికి ప్రతీకలుగా భావించబడతాయి. వీటి ఉనికి లేదా వాటి విగ్రహాలు ఇంట్లో ఉంచడం వల్ల ప్రతికూల శక్తి తగ్గి, సానుకూల శక్తి పెరుగుతుందని విశ్వసిస్తారు. నేరుగా జంతువులను పెంచలేని పరిస్థితుల్లో, వాటి చిత్రాలు లేదా విగ్రహాలను ఉంచడం ద్వారా కూడా శుభఫలితాలు పొందవచ్చని వాస్తు సూచిస్తుంది. ఇప్పుడు అలాంటి కొన్ని జంతువుల ప్రాముఖ్యతను ం (చేపలు)ఇంట్లో అక్వేరియం లేదా చేపల చిత్రం ఉంచడం ఆర్థిక శ్రేయస్సుకు చిహ్నంగా భావిస్తారు. తరచుగా డబ్బు సమస్యలు, వ్యాపార నష్టాలు ఎదురైతే, ఇంటి ఉత్తర లేదా ఈశాన్య దిశలో అక్వేరియం ఉంచడం శుభప్రదమని చెబుతారు. ఇది ఆర్థిక ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందని నమ్మకం.ఆవుహిందూ సంప్రదాయంలో ఆవు పవిత్రమైన జంతువు. ఆవు సేవ చేసే ఇంట్లో ఎప్పుడూ ధనలాభం, శాంతి ఉంటాయని చెబుతారు. ఆవును పెంచలేని వారు ఇంట్లో ఆవు, దూడ విగ్రహాన్ని ఉంచితే అది మరింత శుభప్రదమని భావిస్తారు.గుర్రంగుర్రం శక్తి, ఉత్సాహం, విజయానికి ప్రతీక. ఇంట్లో ఎవరికైనా తరచుగా అనారోగ్యం ఉంటే, గుర్రపు బొమ్మ లేదా పరుగు తీస్తున్న గుర్రాల చిత్రం ఉంచడం ఆరోగ్యానికి, ఉత్సాహానికి అనుకూలమని వాస్తు సూచిస్తుంది.ఒంటెఒంటె సహనం, స్థిరత్వానికి చిహ్నం. జీవితంలో సమస్యలకు పరిష్కారం కనిపించకపోతే లేదా సరైన నిర్ణయం తీసుకోలేకపోతే, ఇంట్లో ఒంటె చిత్రం ఉంచడం మానసిక స్థిరత్వం, స్పష్టతను ఇస్తుందని చెబుతారు.ఏనుగుఏనుగు బలం, ఐశ్వర్యం, రక్షణకు ప్రతీక. ఇంటి ప్రవేశద్వారం వద్ద ఏనుగు విగ్రహం ఉంచడం వల్ల ఆర్థిక లాభాలు కలగడమే కాకుండా చెడు శక్తులు దూరమవుతాయని నమ్మకం. ముఖ్యంగా జంట ఏనుగుల విగ్రహం శుభప్రదమని భావిస్తారు.ఇలా వాస్తు శాస్త్రం ప్రకారం ఈ జంతువుల ప్రతీకలు ఇంట్లో ఉంచడం ద్వారా సానుకూల వాతావరణం ఏర్పడుతుందని విశ్వసిస్తారు. అయితే ఇవి ఆధ్యాత్మిక విశ్వాసాలపై ఆధారపడి ఉంటాయి. మన ఇంట్లో శుభ వాతావరణం కోసం శుభ్రత, క్రమబద్ధత, ప్రేమ, సానుకూల ఆలోచనలు కూడా అంతే ముఖ్యమైనవని గుర్తుంచుకోవాలి. ఈ వార్తలోని సమాచారం జ్యోతిష్య శాస్త్రం, మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు అందించడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించదు

# ఇలాంటి బంధాలను వదులుకుంటేనే మంచిదట - నిపుణుల సూచనలు ఇవే!



బ్రేకప్', 'విడాకులు' పదం ఏదైనా భాగస్వామితో బంధాన్ని తెంచుకున్నామని తెలియజేసేవి. ఇలా ఒక బంధం నుంచి బయటికి వచ్చినప్పుడు తీవ్రమైన భావోద్వేగాలకు లోనవడం సాధారణమే. అయితే, మనకు వేదన మిగిల్చి, మన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే బంధాల నుంచి బయటికొచ్చాక బాధపడాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. పైగా ఇలాంటి బంధాలను తెంచుకోవడం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!తప్పు లేకపోయినా ఎందుకు మాట పడాలి? : 'నీకు ఏ పనీ చేతకాదు', 'చేసే పనైనా సరిగ్గా చేయవు' ఇలాంటి నిరుత్సాహపూరిత మాటలు చాలా మంది దంపతులు అనుకున్నప్పుడు వింటుంటాం. ఈ క్రమంలో కొంతమంది అప్పటికి అలా మాట్లాడినా, తర్వాత తమ తప్పు తెలుసుకొని భాగస్వామికి క్షమాపణ చెబుతారట. మరికొందరు మాత్రం అదే పనిగా భాగస్వామిని విమర్శిస్తూనే ఉంటారు. ఒక్కోసారి ఈ విమర్శల వల్ల బాధితులు ఆత్మన్యూనతకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి, అలాంటి వ్యక్తులకు దూరమవడం మంచిదేనంటున్నారు. దీని వల్ల తప్పు లేకపోయినా పదేపదే మాటలు పడాల్సిన అవసరం ఉండదని చెబుతున్నారు. తద్వారా కోల్పోయిన ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పెంపొందించుకోవచ్చని తెలియజేస్తున్నారు."కర్లీ హెయిర్?"తో ఇబ్బంది పడుతున్నారా? – ఈ టిప్స్? పాటిస్తే బెటర్!?అసూయ పడుతున్నారా? : మీరు ఉన్నత స్థాయికి వెళ్లే కొద్దీ మీ భాగస్వామి మీపై అసూయ పడచ్చు. తద్వారా తమనెక్కడ వదిలి వెళ్తారోనని వారు అనుక్షణం అభద్రతకు లోనై మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మీరు కెరీర్‌తోపాటు వ్యక్తిగతంగానూ పలు సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, మీ భాగస్వామిని మార్చుకోగలిగితే సరే సరి, లేదంటే అలాంటి వారికి దూరంగా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.అనుమానం : ప్రతి చిన్న విషయానికీ భాగస్వామిని అనుమానించే వారు కొంతమంది ఉంటారు. దీనివల్ల సంసారంలో కలతలు తప్ప సంతోషాలకు చోటు ఉండదంటున్నారు నిపుణులు. కాబట్టి, అలాంటి వాళ్లతో ఉంటూ ఆత్మాభిమానాన్ని చంపుకోనవసరం లేదని సూచిస్తున్నారు. అలాంటి అనుబంధం నుంచి బయటికొచ్చి మిమ్మల్ని మీరు నిరూపించుకోగలిగితే, ఏదో ఒక రోజు వాళ్లే తమ తప్పు తెలుసుకొని మిమ్మల్ని క్షమాపణ కోరచ్చని పేర్కొంటున్నారు.ఆ హక్కు వారికి లేదు : కొంతమంది జీవితాల్లో చేసే పని, వేసుకునే దుస్తులు, తయారయ్యే విధానం.. వంటి విషయాల్లోనూ నిబంధనలు ఉంటాయి. ఇలాంటి భాగస్వామిని ఎదుర్కోవడం ప్రతీ క్షణం సవాలే అని నిపుణులు చెబుతున్నారు. అదే ఆ బంధం నుంచి తప్పుకుంటే మీకు నచ్చినట్లుగా మీరు నడుచుకోవచ్చని అంటున్నారు. చక్కటి కెరీర్‌కూ బాటలు వేసుకోవచ్చని సూచిస్తున్నారు. ఏ విషయంలోనైనా మీ స్వేచ్ఛను హరించే హక్కు, మీపై కట్టుబాట్లు విధించే అధికారం ఎవరికీ లేదని పేర్కొంటున్నారు.ఐతారట. మరికొందరు మాత్రం అదే పనిగా భాగస్వామిని విమర్శిస్తూనే ఉంటారు. ఒక్కోసారి ఈ విమర్శల వల్ల బాధితులు ఆత్మన్యూనతకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి, అలాంటి వ్యక్తులకు దూరమవడం మంచిదేనంటున్నారు. దీని వల్ల తప్పు లేకపోయినా పదేపదే మాటలు పడాల్సిన అవసరం ఉండదని చెబుతున్నారు. తద్వారా కోల్పోయిన ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పెంపొందించుకోవచ్చని తెలియజేస్తున్నారు."కర్లీ హెయిర్?"తో ఇబ్బంది పడుతున్నారా? – ఈ టిప్స్? పాటిస్తే బెటర్!?అసూయ పడుతున్నారా? : మీరు ఉన్నత స్థాయికి వెళ్లే కొద్దీ మీ భాగస్వామి మీపై అసూయ పడచ్చు. తద్వారా తమనెక్కడ వదిలి వెళ్తారోనని వారు అనుక్షణం అభద్రతకు లోనై మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మీరు కెరీర్‌తోపాటు వ్యక్తిగతంగానూ పలు సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, మీ భాగస్వామిని మార్చుకోగలిగితే సరే సరి, లేదంటే అలాంటి వారికి దూరంగా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.అనుమానం : ప్రతి చిన్న విషయానికీ ఒకసారి అనుబంధంలో దెబ్బతిన్నాక, దానిపై నమ్మకం కోల్పోవడం మానవ స్వభావం. అయితే, ఈ సమయంలో మిమ్మల్ని మీరుగా గుర్తించి, మీకు గౌరవమిచ్చే వ్యక్తి తారసపడితే వారితో జీవితాన్ని పంచుకోవడంలో తప్పు కాదంటున్నారు నిపుణులు. ఇలా రెండోసారి కొత్త జీవితం మొదలుపెట్టాక గత అనుభవాలను గుర్తుచేసుకోవద్దని చెబుతున్నారు. దీని నుంచి బయటపడి భవిష్యత్తుపై దృష్టి పెడితే ఇటు వ్యక్తిగతంగా, అటు వృత్తిపరంగా ఉన్నతి సాధించచ్చని తెలియజేస్తున్నారు.వీటితో పాటు స్వీయ ప్రేమను పెంచుకుంటే లైఫ్?లో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సులభంగా అధిగమించచ్చని సలహా ఇస్తున్నారు. అయితే, గత అనుభవాల నుంచి బయటపడే క్రమంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా మానసిక నిపుణుల సహాయం తీసుకోవడం మంచిదట.

# రావిచెట్టు, తులసి, నవగ్రహాలకు ప్రదక్షణలు- శనివారం ఇలా చేస్తే అనేక లాభాలు!




జాతకరీత్యా శని దోషాలు ఉన్నా లేకపోయినా ప్రతి శనివారం కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించడం వల్ల జీవితం ఎలాంటి ఒడుదొడుకులు లేకుండా సాఫీగా సాగి పోతుందని పండితులు చెబుతున్నారు. హిందూ ధర్మశాస్త్రం ప్రకారం దైవానికి, పవిత్ర మొక్కలకు ప్రదక్షిణలు చేయడం సంప్రదాయం. ఇందులో ఇటు ఆధ్యాత్మిక శక్తితో పాటు అటు ప్రకృతి పరిరక్షణ అనే సూత్రం కూడా ఇమిడి ఉంది. ప్రతి శనివారం ముఖ్యంగా కొన్ని దైవ స్వరూపాలకు, పవిత్ర మొక్కలకు ఈ విధంగా ప్రదక్షిణాలు చేస్తే జీవితంలో ఉన్న అన్ని చికాకులు పోతాయి. అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.శనివారం విష్ణు స్వరూపంశనివారం సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు అంశం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామికి ఎంతో ఇష్టమైన రోజు. అయితే ఈ రోజు కొన్ని పనులు చేస్తే గ్రహ దోషాలు తొలగి పోవడంతో పాటు మనం తెలిసి తెలియక చేసిన పాపాలు కూడా నశిస్తాయి. అలాగే సకల సంపదలు, సుఖసంతోషాలు సొంతమవుతాయని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు. అవేంటో చూద్దాం.ఏడుకొండల వెంకన్నకు ఏడు ప్రదక్షిణాలుఏడుకొండల వేంకటేశ్వర స్వామికి ప్రతి శనివారం 7 ప్రదక్షిణాలు చేస్తే ఎంత కష్టమైన పని అయినా సులభంగా పూర్తవుతుందని విశ్వాసం. ఇలా ప్రతి శనివారం చేసేవారి అదృష్టానికి తిరుగుండదు.రావి చెట్టురావి చెట్టుకి ప్రతి శనివారం మూడు ప్రదక్షిణాలు చేయడం లక్ష్మీ ప్రదం. రావిచెట్టు కింద నువ్వుల నూనెతో దీపారాధన చేస్తే ముక్కోటి దేవతల ఆశీర్వాదం దక్కుతుందని నమ్మకం. అందుకే ప్రతి శనివారం రావిచెట్టు ప్రదక్షిణాలు శుభప్రదం.హనుమంతుడుశనివారం కేవలం గోవిందుడికే కాదు హనుమంతుడికి కూడా ఎంతో ఇష్టమైన రోజు. అయితే జీవితంలో ఎందుకు అనుభవిస్తున్నామో తెలియని బాధలు, తీరని కోరికలు, అనారోగ్య సమస్యలు కనుక వేధిస్తుంటే హనుమంతుడికి 11 ప్రదక్షిణాలు చెయ్యాలి. ఇలా ఆంజనేయస్వామికి ప్రదక్షిణాలు చేయడం వల్ల హనుమ అనుగ్రహంతో కార్యసిద్ధి, శత్రుజయం కలుగుతాయి. అదృష్టం మీ వెంటే ఉంటుంది.నవగ్రహాలకు ప్రదక్షిణాలుమన పురాణాల ప్రకారం నవగ్రహాలు అత్యంత శక్తివంతమైనవి. గ్రహదోషాలతో ఇబ్బందులు పడే వారు ప్రతి శనిఎజీవితంలో ఉన్న అన్ని చికాకులు పోతాయి. అవేంటో ఈ కథనంలో ం నవగ్రహాలకు 9 ప్రదక్షిణాలు చేయడం వల్ల అనేక సమస్యలు తొలగుతాయి. విద్య, వ్యాపారం, ఆర్థిక సమస్యలు, అనారోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు వంటి ఈతి బాధల నుంచి ఉపశమనం లభిస్తుంది.పరమేశ్వరునికి ప్రదక్షిణాలుశివమహాపురాణం ప్రకారం శివుడికి సోమవారంతో పాటు శనివారం కూడా ప్రీతికరం. శనివారం శివునికి ప్రదక్షిణాలు చేస్తే సకల గ్రహ దోషాలు తొలగుతాయని విశ్వాసం. ఎందుకంటే నవగ్రహాలనే కవచంగా ధరించిన భోళా శంకరుని ఆశ్రయిస్తే ఎంతటి గ్రహ దోషాలైనా పటాపంచలవుతాయి.తులసి మొక్కసనాతన ధర్మం పాటించే ప్రతి ఇంట్లో తులసి మొక్క తప్పకుండా ఉంటుంది. హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం తులసి మొక్కని పూజిస్తే ఈ జన్మలో ఉన్న పాపాలే కాకుండా ఏడేడు జన్మల పాపాలు పోతాయని పెద్దలు చెబుతారు. ఏ ఇంట తులసి మొక్క నిత్యం పూజలందుకుంటుందో ఆ ఇంటికి ఎప్పుడు రక్షగా తులసీదేవి తల్లి వలే కాపాడుతుంది. అందుకే ప్రతి శనివారం తులసి మొక్కకు 3 ప్రదక్షిణాలు చేస్తే ఎంతటి గ్రహదోషాలైనా తొలగుతాయని విశ్వాసం. శాస్త్రంలో సూచించిన ఈ శనివారం పరిహారాలు పాటించి సుఖమయంగా జీవితాన్ని గడుపుదాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా వ్యక్తిగత విషయం.



# శుభ్‌మన్ గిల్‌కు అత్యున్నత పురస్కారం

భారత క్రికెట్ నియంత్రణ మండలి శుభ్‌మన్ గిల్‌ను 'మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుతో సత్కరించనుంది. శనివారం 'నమన్ అవార్డ్స్ 2026' జాబితాను విడుదల చేసింది. ఇందులో శుభ్‌మన్ గిల్‌కు మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, స్టార్ ఉమెన్ బ్యాటర్ స్మృతి మంధానకు బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం, మార్చి 15న జరగనుంది. నమన్ అవార్డులు 2006–07లో ప్రారంభించారు. గత ఏడాది కాలంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రికెటర్లను ఈ అవార్డులతో గౌరవిస్తారు. మెన్స్ కేటగిరీలో ఇచ్చే బెస్ట్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును 'పాలీ ఉమ్రిగర్ అవార్డు' అని పిలుస్తారు. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం భారత టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్‌గా ఉన్నాడు. గిల్ పాలీ ఉమ్రిగర్ అవార్డును అందుకోవడం ఇది రెండోసారి. 2025 సంవత్సరంలో 9 టెస్టు మ్యాచ్‌ల్లో 983 పరుగులు చేశాడు. గత ఏడాది టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 754 పరుగులతో రాణించాడు.

ఇవి కాకుండా 11 వన్డేల్లో 490 పరుగులు చేశాడు. మరోవైపు, స్మృతి మంధాన వరుసగా రెండో ఏడాది బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ అవార్డును అందుకోబోతోంది. మంధాన ఈ గౌరవాన్ని అందుకోవడం ఇది ఐదోసారి కావడం విశేషం. టీ20 వరల్డ్ కప్ 2026కి ముందు వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌ను టీ20 జట్టు నుండి తప్పించారు.

పేలవమైన ఫామ్ కారణంగా అతడిపై వేటు పడింది. 2025 ప్రారంభం నుండి టీ20ల్లో వరుసగా భారీ ఇన్నింగ్స్‌లు ఆడటంలో గిల్ విఫలమయ్యాడు. దీని ఫలితంగా టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. స్టార్ బ్యాటర్ అయినప్పటికీ, జట్టు ప్రయోజనాలే ముఖ్యం కావడంతో బీసీసీఐ సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గిల్‌కు అవకాశం ఇవ్వలేదు. కాగా, టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టును ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయడం తెలిసిందే. టీ20 వరల్డ్ కప్ వరుసగా రెండోసారి అందుకున్న జట్టుగా టీమిండియా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్‌ను రికార్డు స్థాయిలో మూడోసారి అందుకున్న ఏకైక జట్టుగా భారత్ చరిత్ర లిఖించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ మొదట్లో తడబడిన చివరికి ఆశించిన స్థాయిలో రాణించి టీ20 వరల్డ్ కప్‌ను నిలుపుకుంది. స్వదేశంలో టీ20 వరల్డ్ కప్ నెగ్గిన జట్టుగా భారత జట్టు నిలిచింది.

# సల్మాన్ అఘాపై ఐసీసీ చర్యలు



పాకిస్థాన్ వైస్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాపై ఐసీసీ చర్యలు తీసుకుంది. బంగ్లాదేశ్‌తో శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సల్మాన్ అఘా రనౌట్ అయిన తీరుపై తీవ్ర దుమారం రేగుతున్న సంగతి తెలిసిందే. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని కొందరంటే.. మరికొందరు కాదని వాదిస్తున్నారు. నాన్‌స్ట్రైకర్‌లో ఉన్న సల్మాన్ అఘా.. బ్యాటర్ ఆడిన బంతి తన బ్యాట్‌కు తగలడంతో బౌలర్‌కు అందించే ప్రయత్నం చేశాడు. కానీ బౌలర్ బంగ్లాదేశ్ కెప్టెన్ అయిన మెహ్‌దీ హసన్ మిరాజ్ బంతిని వికెట్లకు కొట్టి రనౌట్ చేశాడు. దాంతో తీవ్ర అసహనానికి గురైన సల్మాన్ అఘా.. మైదానం వీడుతూ తన గ్లోవ్స్, బ్యాట్‌ను నేలకు కొట్టాడు. ఈ చర్యను తప్పుబట్టిన ఐసీసీ.. మ్యాచ్ రిఫరీ నీయముర్ రషీద్ ఫిర్యాదుతో సల్మాన్ అఘా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు తేల్చి ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. 'క్రికెట్ వస్తువలను అగౌరవపరిచినట్లు అఘాపై ఫిర్యాదు అందింది. మైదానంలోనే అతను హెల్మెట్, గ్లోవ్స్, బ్యాట్‌ను విసిరేసినట్లు తేలింది. గతంలో అతని నుంచి ఇలాంటి ప్రవర్తన చూడలేదు. కానీ తాజాగా అతను ప్రవర్తించిన తీరుపై చర్యలు తీసుకుంటున్నాం. అతని ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను జత చేశం. బంగ్లాదేశ్ ఆటగాడు లిటన్ దాస్‌తో వాగ్వాదంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అది కేవలం అపార్థంగా పరిగణించాం. మేం చట్ట ప్రకారమే నడుచుకున్నాం. నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ తీర్పు ఇచ్చాం.'అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. 24 నెలల వ్యవధిలో 4 డీమెరిట్ పాయింట్స్ వస్తే ఒక టెస్ట్ లేదా రెండు టీ20లు/ వన్డేలు ఆడకుండా నిషేధం విధిస్తారు.తన రనౌట్ నిబంధనల ప్రకారం సరైనదే అయినా.. క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని సల్మాన్ అలీ అఘా అభిప్రాయపడ్డాడు. తానైతే క్రీడాస్ఫూర్తికే ప్రాధాన్యత ఇచ్చేవాడినని, పాకిస్థాన్ ఎప్పుడూ ఇలా చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోమని స్పష్టం చేశాడు. బంతి తన ప్యాడ్‌తో పాటు బ్యాట్‌కు తగలడంతోనే బౌలర్‌కు అందించాలనుకున్నాని, తనకు పరుగు తీసే ఉద్దేశం కూడా లేదని సల్మాన్ అఘా పేర్కొన్నాడు. మరోవైపు మెహ్‌దీ హసన్ మిరాజ్ తన చర్యను సమర్థించుకున్నాడు. ఆ సమయంలో తాను బంతిని మాత్రమే చూశానని తెలిపాడు. ఒకవేళ ఆ బంతిని తాను వదిలేసి ఉంటే సల్మాన్ అఘా కచ్చితంగా పరుగు కోసం వెళ్లేవాడని పేర్కొన్నాడు. ఆ సమయంలో తన ఆలోచన ఇలానే ఉందన్నాడు.

# గంభీర్ మాస్టర్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా?

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ప్రస్తుతం స్వర్ణయుగాన్ని ఆస్వాదిస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టీ20 వరల్డ్ కప్ 2026 వంటి రెండు భారీ ఐసీసీ టైటిళ్లను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. అతి తక్కువ కాలంలోనే రెండు ఐసీసీ ట్రోఫీలు సాధించిన తొలి భారతీయ కోచ్‌గా గంభీర్ రికార్డు పుటల్లోకి ఎక్కారు. అయితే, టీమిండియా మాజీ సారథి సౌరవ్ గంగూలీ మాత్రం గంభీర్ అసలు సిసలు పరీక్ష ఇంకా ముందుందని అభిప్రాయపడ్డారు. సౌరవ్ గంగూలీ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వైట్ బాల్ క్రికెట్‌లో గంభీర్ వ్యూహాలకు 2027 వన్డే ప్రపంచకప్ అతి పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. ఈ టోర్నీ సౌతాఫ్రికా వేదికగా జరగనుండటమే దీనికి ప్రధాన కారణం. అక్కడి పిచ్‌లు, వాతావరణ పరిస్థితులు ఉపఖండపు జట్లకు అంత తేలికగా లొంగవు. పేస్, బౌన్స్‌కు అనుకూలించే ఆ పిచ్‌లపై టీమిండియాను ప్రపంచ విజేతగా నిలపడమే గంభీర్ నాయకత్వానికి అసలైన గీటురాయి అని గంగూలీ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జట్టు ఉన్న ఫామ్‌ను చూస్తుంటే గంభీర్ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మనందరికీ గుర్తున్నట్లుగా.. 2023 వన్డే ప్రపంచకప్‌లో భారత్ వరుస విజయాలతో ఫైనల్ చేరినా, దురదృష్టవశాత్తూ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. ఆ గాయం అభిమానుల గుండెల్లో ఇంకా పచ్చిగానే ఉంది. ఆ లోటును 2027లో భర్తీ చేయాలని భారత్ పట్టుదలతో ఉంది. అంతేకాకుండా, 2027 ప్రపంచకప్ భారత దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు చివరి మెగా టోర్నీ అయ్యే అవకాశం ఉంది. ఈ దిగ్గజాలకు ఘనమైన వీడ్కోలు పలకాలంటే ట్రోఫీ గెలవడం గంభీర్‌పై ఉన్న అదనపు ఒత్తిడి అని గంగూలీ విశ్లేషించారు. కేవలం వైట్ బాల్ క్రికెట్ మాత్రమే కాకుండా, టెస్ట్ క్రికెట్‌లోనూ గంభీర్ తన ముద్ర వేయాలని గంగూలీ సూచించారు. ముఖ్యంగా పిచ్‌ల గురించి ఎక్కువగా ఆలోచించకుండా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆడేలా జట్టును సిద్ధం చేయాలని కోరారు. పిచ్ స్వభావాన్ని మెదడులో నుంచి తీసేసి, సహజసిద్ధమైన ఆట తీరుపై దృష్టి పెడితే టెస్టుల్లోనూ భారత్ అగ్రస్థానంలో ఉంటుందని సూచించారు. గంభీర్ ఒక అద్భుతమైన కోచ్ అని, ఆయనకు తగినంత సమయం ఇస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారని గంగూలీ పూర్తి మద్దతు ప్రకటించారు.



# ఢిల్లీ జట్టును వీడిన కెవిన్ పీటర్సన్

ఐపీఎల్ 2026 సందడి మొదలవ్వకముందే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు గట్టి షాక్ తగిలింది. టోర్నీ ప్రారంభానికి కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉండగా, ఆ జట్టు మెంటార్‌గా ఉన్న ఇంగ్లాండ్ మాజీ దిగ్గజ బ్యాటర్ కెవిన్ పీటర్సన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ సీజన్‌లో తాను ఢిల్లీ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐపీఎల్ వేదికగా ఎదిగి, గతంలో ఢిల్లీ జట్టుకే ప్రాతినిధ్యం వహించిన పీటర్సన్, జట్టును వీడటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. పీటర్సన్ తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఆయన హిందీలో పోస్ట్ చేయడం విశేషం. మెంటార్ బాధ్యతలకు కేటాయించాల్సిన సమయం ప్రస్తుతం తన వద్ద లేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఐపీఎల్ ప్రేమికులకు ఆయన ఒక తీపి కబురు కూడా చెప్పారు. మెంటార్‌గా జట్టు పక్కన ఉండకపోయినా, కామెంట్రీ బాక్స్‌లో కూర్చుని తన గొంతుతో అభిమానులను అలరిస్తానని పీటర్సన్




హామీ ఇచ్చారు. "ఈ సీజన్‌లో నేను ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా ఉండలేను. ఈ పనికి కావాల్సిన సమయాన్ని నేను కేటాయించలేకపోతున్నాను. ఆటగాళ్లందరికీ ఆల్ ది బెస్ట్. అయితే మిమ్మల్ని కామెంట్రీ బాక్స్‌లో కలుస్తాను. ఐపీఎల్ ప్రపంచంలోనే అత్యుత్తమ లీగ్. మిమ్మల్ని త్వరలోనే చూడాలని ఉంది" అంటూ పీటర్సన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. గత సీజన్‌లో పీటర్సన్ మెంటార్‌గా ఉన్నప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన పర్వాలేదనిపించింది. సీజన్ ప్రారంభంలో అదరగొట్టినా, చివర్లో తడబడటంతో కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ అవకాశాన్ని కోల్పోయి ఐదో స్థానంలో నిలిచింది. ఐపీఎల్ ప్రారంభానికి కేవలం 14 రోజుల ముందు ఇలాంటి కీలక వ్యక్తి దూరం కావడం ఢిల్లీ క్యాపిటల్స్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రిషబ్ పంత్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు ఈసారి ఎలాగైనా కప్పు కొట్టాలని పట్టుదలతో ఉంది. ఇప్పుడు పీటర్సన్ స్థానంలో కొత్త మెంటార్‌ను తీసుకుంటారా లేక ఉన్న కోచింగ్ స్టాఫ్‌తోనే ముందుకు వెళ్తారా అన్నది వేచి చూడాలి. ఏదేమైనా పీటర్సన్ మెరుపు విశ్లేషణలు కామెంట్రీ బాక్స్ నుంచే వినాల్సి రావడం ఢిల్లీ అభిమానులకు కాస్త నిరాశ కలిగించే విషయమే.

# ఐపీఎల్ షెడ్యూల్‌లో కీలక మార్పు..!



బౌండరీలమోత... సిక్సర్ల వర్షం కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ షెడ్యూలు విడుదలైంది. డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ తో ప్రారంభ మ్యాచ్ ఆడబోతోంది. నాలుగు రాష్ట్రాలైన పశ్చిమ బంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాంతో పాటు పుదుచ్చేరి వంటి కేంద్ర పాలిత ప్రాంతంలో ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వేదికల మార్పు చేర్పులతో పూర్తిస్థాయి విడుదల ఖరారు చేయలేకపోయారు. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ప్రాథమికంగా తొలిజాబితాను విడుదల చేసింది. పది వేదికలపై 20 మ్యాచ్ లతో ఆడే విధంగా షెడ్యూలు ఖరారైంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ ఆరంభానికి సమయం ఆసన్నమైంది. దీజజ× ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇండియా ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తోంది. ఐపీఎల్ మెయిన్ స్పాన్సర్ గా టాటా సంస్థ వ్యవహరిస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28వ తేదీన ఆరంభం కాబోతోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మార్చి 28 నుంచి ఏప్రిల్ 12 తేదీ మధ్య పది వేదికలపై 20 మ్యాచులతో తొలి జాబితాను ఖరారు చేశారు. బెంగళూరు, ముంబై, గౌహతి, న్యూ ఛండీఘర్, లక్నో, కోల్ కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, హైదరాబాద్ వేదికలలో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. యధావిధిగా వీకెండ్ రోజుల్లో డబల్ హెడ్డర్ మ్యాచులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల ముప్పై నిమిషాలకు తొలిమ్యాచ్, రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు మరో మ్యాచ్ నిర్వహిస్తారు. ఐపీఎల్ 19వ సీజన్ ఆరంభ మ్యాచ్ బెంగళూరు చిన్నస్వామిస్టే డియం వేదికగా మార్చి 28వ తేదీన శనివారం సాయంత్రం డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు... సన్ రైజర్స్ హైదరాబాద్ తో తలపడబోతోంది. ఐపీఎల్ షెడ్యూల్ ఖరారుతో మ్యాచ్ నిర్వహణ ఏర్పాట్ల పనులు చేపట్టారు. ఐపీఎల్ 2026 సీజన్ రెండో మ్యాచ్ మార్చి 29వ తేదీన ఆదివారం రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు ముంబైలో జరుగుతుంది. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ మూడో మ్యాచ్ మార్చి 30వ తేదిన సోమవారం గౌహతిలో జరుగుతుంది. బర్సపర క్రికెట్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పోటీపడుతాయి.ఐపీఎల్ 2026 సీజన్ నాలుగో మ్యాచ్ మార్చి 31వతేదీన మంగళవారం న్యూ ఛండీఘర్ లో జరుగుతుంది. ముల్లన్ పూర్ మహారాజ యాదవింద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ ఐదో మ్యాచ్ ఏప్రిల్ ఒకటో తేదీన బుధవారం లక్నోలో జరుగుతుంది. భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి ఏక్నా క్రికెట్ స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఆడుతాయి.



# ఆర్‌సీబీ కోసం స్వీడెన్ కంపెనీ భారీ ఆఫర్!

ఐపీఎల్ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును కొనుగోలు చేసేందుకు స్వీడన్‌కు చెందిన ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గ్రూప్ తీవ్రంగా పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఆర్‌సీబీని కొనుగోలు చేసేందుకు రూ. 18,520 కోట్లు చెల్లించేందుకు కూడా ఈ సంస్థ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆర్‌సీబీ ఫ్రాంచైజీ కొనుగోలుకు సంబంధించి బిడ్ల దాఖలుకు చివరి తేదీ మార్చి 16. ప్రస్తుతం ఆర్‌సీబీ ఫ్రాంచైజీకి.. యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ మాతృ సంస్థ అయిన డయాజియో యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ యజమానిగా ఉంది. నవంబర్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తన వాటాను అమ్మకానికి పెట్టిన సంగతి తెలిసిందే. తమ ప్రధాన వ్యాపారంలో పెట్టుబడులు పెంచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ విక్రయంలో పురుషుల ఐపీఎల్ జట్టుతో పాటు మహిళల ప్రీమియర్ లీగ్ జట్లు రెండూ ఉన్నాయి. అప్పటి నుంచి దాదాపు తొమ్మిది నుంచి పంది మంది బిడ్డర్లను షార్ట్ లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఆర్‌సీబీ ఫ్రాంచైజీని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్న వారిలో సీరం ఇన్సిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈఓ అదార్ పూనావాలా, మణిపాల్ గ్రూప్ ఛైర్మన్ రంజన్ పాయ్, ఈక్యూటీ, లాన్సర్ క్యాపిటల్ సంస్థల వారు ఉన్నారు. మార్చి 31 నాటికి అమ్మకపు ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. దీంతో ఫ్రాంచైజీ క్రికెట్‌లో అత్యంత విలువైన ఆస్తుల్లో ఒకటిగా ఆర్‌సీబీ నిలవనుంది. 2008లో ఐపీఎల్ ఆరంభ సమయంలో యూబీ గ్రూప్ అధినేత విజయ్ మాల్యా బెంగళూరు ఫ్రాంచైజీని దక్కించుకున్నారు.

# 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు



పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ-రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్-పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

## పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.




# నిర్మాతగా నేను పూర్తిగా నష్టపోయా : విజయ్ సేతుపతి

సాధారణంగా సినీ పరిశ్రమలో తమ వైఫల్యాలను దాచుకోవాలని చూసే వారు ఎక్కువగా ఉంటారు. కానీ తమిళ నటుడు విజయ్ సేతుపతి మాత్రం తాను నిర్మాతగా మారి తీసిన సినిమాలన్నీ నష్టాలనే మిగిల్చాయని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. కేవలం లాభాల కోసం కాకుండా, వైవిధ్యమైన కథల మీద ఉన్న మక్కువతోనే తాను సినిమాలు తీశానని ఆయన స్పష్టం చేశారు. నిర్మాతగా విజయ్ సేతుపతి తన ప్రయాణాన్ని 'సంగుతేవన్' అనే చిత్రంతో ప్రారంభించగా, అది మధ్యలోనే ఆగిపోవడంతో సుమారు రూ. 1.75 కోట్ల నష్టం వాటిల్లింది. ఆ తర్వాత ఆయన తన సొంత బ్యానర్‌పై నిర్మించిన ఆరెంజ్ మిఠాయి, మేర్కు తోడర్చి మలై, జుంగా, లాభమ్ వంటి చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, ఆర్థికంగా మాత్రం ఆయనకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. అయినప్పటికీ, మనసుకు నచ్చిన కథలను వెండితెరకు పరిచయం చేశానన్న తృప్తి తనకు ఉందని, ఆ సినిమాల విషయంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన చెప్పుకొచ్చారు.

నిర్మాతగా ఎదురైన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే, ప్రస్తుతం ఆయన డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టారు. విజయ్ సేతుపతి నిర్మాణంలో రూపుదిద్దుకున్న 'కాట్టాన్' అనే వెబ్ సిరీస్ త్వరలో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.



# 'రాకాసా' నుంచి 'పదే పదే' మెలోడీ..



టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ సంగీత్ శోభన్, నయన్ సారిక లీడ్ రోల్స్ లో నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీ రాకాసా మూవీ రిలీజ్ కు సిద్ధమవుతోంది. మానసా శర్మ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను మెగా డాటర్ నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ ఆ సినిమాను సమర్పిస్తుండడం విశేషం. మరికొద్ది రోజుల్లో మూవీ రిలీజ్ కానుండగా.. మేకర్స్ ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు సూపర్ రెస్పాన్స్ రాగా.. సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయని చెప్పాలి. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ లో భాగంగా ఫస్ట్ సింగిల్ ను విడుదల చేసిన మేకర్స్.. తాజాగా రెండో సింగిల్ పదే పదే అనే మెలోడీ పాటను తీసుకొచ్చారు. పదే పదే ప్రాణం నిన్నే కోరగా.. అంటూ సాగుతున్న ఆ పాటలో ప్రేమలో ఉండే స్మూత్ ఫీలింగ్స్ ను క్లియర్ గా చూపించారని చెప్పాలి. ప్రేమ మొదలయ్యే సమయంలో మనసులో కలిగే భావాలను పాటలో అందంగా ఆవిష్కరించారు. సాంగ్ కు కిట్టూ విస్సాప్రగడ సాహిత్యం అందించగా.. ఆయన ప్రేమలోని చిన్న చిన్న ఎమోషన్స్ ఈజీగా వ్యక్తం చేసేలా పదాలు రాశారు. సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్ సాంగ్ కు సాఫ్ట్ మెలోడీ ట్యూన్ అందించారు. ముఖ్యంగా వీణ స్వరాలు ఆధారంగా తీసుకుని కంపోజ్ చేయగా.. అది పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోడ్రన్ మ్యూజిక్ కు సంప్రదాయ వాద్యాన్ని యాడ్ చేసి కంపోజ్ చేయడం వినడానికి ఎంతో ఆహ్లాదకరంగా మారింది. సాంగ్ ను సింగర్ సింధుజా శ్రీనివాసన్ ఆలపించగా.. ఆమె వాయిస్ పాటలోని ఎమోషన్స్ ను అందంగా వ్యక్తం చేస్తూ ఆకట్టుకుంటోంది.



# రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ

## ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్

బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనూరాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్

## అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ

## రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,